


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 78 | గురువారం 6 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 78 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 6 THURSDAY NOVEMBER 2025 | PAGES : 8 | Rs :2-00

## దేశం గర్వించే స్థాయిలో భోగాపురం విమానాశ్రయం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

అమరావతి: ప్రపంచాన్ని గెలిచే శక్తి ఉత్తరాంధ్రకు ఉందని.. అందుకు వనరుగా భోగాపురం విమానాశ్రయం ఉపయోగపడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు భోగాపురం విమానాశ్రయ పనుల పురోగతిని స్థానిక ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. రెండు నెలల క్రితం సెప్టెంబర్ 13న తాను పరిశీలనకు వచ్చేసరికి విమానాశ్రయ నిర్మాణ పనులు 86.61 శాతం పూర్తి అవ్వగా.. నేడు.. 91.70 శాతానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి సర్కారు ఏర్పడిన తొలిరోజుల్లో.. తాను కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.. ఒక ఛాలెంజ్ గా ప్రాజెక్ట్ తీసుకోమన్నారని.. దానికి ధీటుగానే ఆయన చెప్పిన డెడ్ లైన్ డిసెంబర్ 2026 కన్నా ముందుగానే వచ్చే సంవత్సరం జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా కేవలం 8.3 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని.. ఈలోగా ఈ డిసెంబర్, జనవరి నాటికి వ్యాలీడేషన్ ఫ్లైట్ ను నడపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించనున్నట్టు తెలిపారు. భోగాపురం కు బీజం పడిన తొలి రోజుల్లో ఇక్కడ యువత ఆలోచనలో మార్పు వచ్చిందని.. రియల్ ఎస్టేట్, ఇతర రంగాలు కూడా వృద్ధి చెందాయని.. విమానాశ్రయం ప్రారంభం అయ్యాక మరింతగా ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.స్థానికంగా ఏవియేషన్ యూనివర్సిటీకి కూడా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు. గడచిన పద్దెనిమిది నెలలలో ప్రధాని మోదీ మార్గదర్శనం లో దేశంలో అనేక చోట్ల విమానాశ్రయాలు నెలకొల్పామని.. అంతకు మించిన వృద్ధిని భోగాపురంలో చూస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటు అయితే ఆ అభివృద్ధి ప్రభావం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై స్పష్టంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయాల నిర్మాణం సమయంలో కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ నిశితంగా పరిశీలన చేస్తుందని.. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాల్లో నాణ్యత, పరిధి అంశాలను తన శాఖ సిబ్బంది నిరంతరం సమీక్షిస్తూ ఉంటారని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా తన శాఖ తరపున సమీక్షలు జరుగగా.. తాను కూడా క్షేత్ర స్థాయిలో ఇప్పటికే అనేక సార్లు పర్యటనలు జరిపానని.. జరుగుతున్న పనుల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఎయిర్లైన్ సంస్థలతో కూడా మాట్లాడమని.. వైజాగ్ నుండి విమానాశ్రయం ఇక్కడకు మారిన తరువాత కనెక్టివిటీ తరిగిపోతుంది అన్న అనుమానం అవసరం లేదని స్పష్టం చేశారు. నైట్ పార్కింగ్, ఇతర వసతులను ఏర్పాటు చేసి.. ఇంతవరకు వైజాగ్ నుండి తన కార్యకలాపాలు ప్రారంభించని ఆకాసా, స్పైస్ జెట్, ట్రూ జెట్ సర్వీసులను కూడ అందుబాటులో ఉంచేందుకు



ప్రయత్నిస్తున్నామని.. స్పష్టం చేశారు. అనేక ప్రాంతాలకు కనెక్టివిటీ ఇక్కడి నుండి సాకారం చేస్తామని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు అవుతున్న గూగుల్ డేటా సెంటర్ ప్రారంభమయ్యాక.. దానికి సమానంగా ఇతర కనెక్టివిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్థానికంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. భోగాపురం ఆ కళను సాకారం చేస్తుందని తెలిపారు. 14,15 తేదీల్లో ఇన్వెస్టర్ సమ్మిట్ విశాఖలో జరగనుందని.. విమానయాన శాఖకు సంబంధించి కూడా స్థానికంగా అభివృద్ధికి 500 ఎకరాలు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో.. అందుకోసం సమ్మిట్ లో ప్రెజెంటేషన్ కూడా సిద్ధం చేసినట్టు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.భోగాపురం, శ్రీకాకుళం లో ఏవియేషన్ రంగానికి సంబంధించి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని.. తద్వారా భవిష్యత్ లో ఇక్కడ లభించే ఉపాధికి కూడా స్థానిక యువత సిద్ధంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. అల్లూరు సీతారామరాజు పేరుతోనే విమానాశ్రయం ప్రారంభం అవుతుందని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా .. ప్రపంచమే గర్వించేలా భోగాపురం విమానాశ్రయం నిర్మాణం అవుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విమానాశ్రయ ఏర్పాటు ద్వారా ఉత్తరాంధ్ర అంటేనే గర్వం, గౌరవం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు విమానయాన శాఖ మంత్రిగా చేసిన అశోక్ గజపతిరాజు.. భోగాపురం కు బీజం వేసినట్టు గుర్తు చేశారు. స్థానిక గ్రామాలకు కూడా డ్రైనేజీ, కనెక్టివిటీ ఇబ్బందులు లేకుండా చేస్తామని, ఎవ్వరు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్ దామోదర్, ఆర్.డి.ఓ డి.కీర్తి, జిఎంఆర్ అధికారులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?: బొత్స సత్యనారాయణ



అమరావతివైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల సమస్యలు, కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి కనీస భరోసా కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం మీడియాతో మాట్లాడిన బొత్స, తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "వైసీపీ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ అందించడంతో పాటు పంటల బీమా ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ ఈ ప్రభుత్వం ఆ భారాన్ని రైతులపైనే మోపుతోంది. ఇప్పటివరకు పంట నష్టంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం, మంత్రుల మాటలు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు" అని విమర్శించారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై బొత్స తీవ్రంగా స్పందించారు. అది ప్రైవేట్ ఆలయమని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. "ఎక్కువ మంది భక్తులు వస్తారని అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?" అని నిలదీశారు. తిరుపతి, సింహాచలం ఘటనల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బొత్స ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత జయచంద్రారెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ టీడీపీ నేతలను వదిలేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, ఇతర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతులు, వైద్యం, విద్య, భక్తుల భద్రత వంటి ఏ అంశంలోనూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బొత్స విమర్శించారు.

## సజ్జల బాధ్యతలపై జగన్ కీలక నిర్ణయం

# ఇక నుంచి - మార్పులు మొదలు..!



అమరావతి: మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయాల తీసుకుంటున్నారు. తిరిగి పార్టీని బలోపేతం దిశగా మార్పులకు సమాయత్తం అవుతున్నారు. పార్టీలో కీలక వ్యక్తుల బాధ్యతల్లో మార్పులు చేస్తున్నారు. నియోజక వర్గాల వారీగా ఇంఛార్జ్ లు.. పార్టీ జిల్లా నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు కూర్పు కొనసాగుతోంది. ఇక సంక్రాంతి నుంచి తాడేపల్లి కేంద్రంగా జగన్ పూర్తి సమయం పార్టీకే కేటాయించనున్నారు. ఇదే సమయంలో పార్టీలో కీలకంగా ఉన్న సజ్జల బాధ్యతల విషయంలో తాజా నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. మరి కొన్ని మార్పులకు జగన్ కసరత్తు చేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారి విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీ 2024 ఎన్నికల్లో ఓడిన తరువాత నాడు జగన్ సీఎంగా ఉన్న సమయంలో కీలకంగా వ్యవహరించిన సజ్జల తో పాటుగా సీఎంఓలో పని చేసిన అధికారుల పైన పలువురు నేతలు విమర్శలు చేసారు. వారి తీరును తప్పు బట్టారు. తాజాగా మేకపాటి రాజమోహన్ రెడ్డి లాంటి వారు సైతం జగన్ భజన చేసే వారి కంటే పార్టీకి మేలు చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి అంటూ సూచన చేసారు.సజ్జల రామక్రిష్ణారెడ్డి తొలి నుంచి వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉంటున్నారు. సాక్షి వ్యవహారాల నుంచి పార్టీ లో బాధ్యతల వరకు కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడూ అదే విధంగా పార్టీలో కొనసాగుతున్నారు. అయితే, జగన్ తాజాగా పార్టీలో కీలక మార్పుల కు సమాయత్తం అవుతున్నారు. అందులో భాగంగా ఆసక్తి కర నిర్ణయాలు తీసుకుంటున్నారు.వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, ఆ పార్టీ సోషల్ మీడియా మాజీ ఇంఛార్జ్ సజ్జల భార్గవరెడ్డికి జగన్ కొత్త బాధ్యతలు అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో భార్గవరెడ్డిపై పలు కేసులు నమోదయ్యాయి. ఏడాది ఆగస్టులో పార్టీ సోషల్ మీడియా బాధ్యతల నుంచి భార్గవ రెడ్డిని తప్పించారు. ఇప్పుడు భార్గవ రెడ్డికి సాక్షి మీడియాలో డిజిటల్ హెడ్ గా నియమిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.భార్గవ్ పైన వచ్చిన ఆరోపణలు.. పార్టీలోని కొందరు నేతలు చేసిన ఫిర్యాదుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాల నుంచి తప్పించి సాక్షి బాధ్యతలు అప్పగించారని చెబుతున్నారు. అయితే, కొందరు ఇది ప్రమోషన్ గా చెబుతుంటే.. పార్టీలో నేతలు మాత్రం ప్రక్షాళన లో భాగంగా తీసుకున్న నిర్ణయంగా విశ్లేషణలు చేస్తున్నారు. అదే విధంగా పార్టీలో జగన్ కోర్ టీంగా ఉన్న వారి బాధ్యతల్లోనూ త్వరలో మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. దీంతో, జగన్ నిర్ణయాల పైన పార్టీలో ఆసక్తి నెలకొంది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

# సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

న్యూఢిల్లీ : తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఒంటరిగానే దిగనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.మహాబలిపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విజయ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 41 మందికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ విషాద ఘటన తమకు ఒక బాధాకరమైన గుణపాఠం అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పార్టీ పేర్కొంది.ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ రాజకీయ, విధానపరమైన వైఖరిని స్పష్టం చేస్తూ మొత్తం 12 తీర్మానాలను ఆమోదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు.శ్రీలంక నౌకాదళం పదేపదే తమిళ మత్స్యకారులను అరెస్ట్ చేస్తున్నా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను కాపాడడంలో పూర్తిగా



విఫలమయ్యాయని టీవీకే విమర్శించింది. తమిళనాడులో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని ఆరోపిస్తూ, కోయంబత్తూరు కళాశాల విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఉదాహరణగా చూపింది. మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడింది.అదేవిధంగా, ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులపై, పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న వరిపై ఆందోళన వ్యక్తం చేసింది. చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇక, ఎన్నికల పొత్తులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఆ అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో తమ పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని తీర్మానాల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, భద్రతా కారణాల దృష్ట్యా సమావేశ వేదిక వద్ద ఏర్పాటు చేసిన పార్టీ బ్యానర్లు, జెండాలను పోలీసులు తొలగించారు.

## ఫొటోల కోసం బురద లేని పొలంలో

# మట్టి అంటకుండా జగన్ పర్యటించారు: బుద్దా వెంకన్న

- జగన్‌ది రైతు పరామర్శ కాదని, దండయాత్ర అని విమర్శ
- రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతోనే జగన్ పర్యటించారన్న వెంకన్న
- వందల కార్లు, పెయిడ్ ఆర్టిస్టులతో పరామర్శకు వెళ్లారని ఎద్దేవా

అమరావతి: వైసీపీ అధినేత జగన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరిపిన పర్యటనపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది రైతులను పరామర్శించేందుకు చేసిన యాత్ర కాదని, ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతో వారిపైకి చేసిన దండయాత్ర అని ఆయన ఘాటుగా విమర్శించారు. రైతులపై ప్రేమ ఉంటే కట్ట మీద పొలాలున్న ప్రాంతంలో పర్యటించాలని సవాల్ విసిరారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వందల కార్లు, బైక్‌లు, పెయిడ్ ఆర్టిస్టులతో మందీ మార్బలంతో పరామర్శకు వెళ్లిన ఏకైక నాయకుడు జగన్ అని ఎద్దేవా చేశారు. రైతుల వద్దకు పరామర్శకు వెళ్లి పూలు చల్లించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ పర్యటన చూస్తే ఆనందంతో వెళ్లినట్లు ఉంది తప్ప, రైతుల బాధలు పంచుకోవడా నికి వెళ్లినట్లు లేదని వ్యాఖ్యానించారు.అసలు తుపాను సమయంలో జగన్ ఎక్కడున్నారని వెంకన్న నిలదీశారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, లోకేశ్ రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబు తుపాను హెచ్చరికల సమయం నుంచే యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, నష్టాన్ని తగ్గించేందుకు కృషి చేశారని తెలిపారు.వ్యవసాయం గురించి జగన్‌కు ఏం తెలుసని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. "నీ తాతది గ్రానైట్, నీ తండ్రిది ఫ్యాక్షన్, నీది దగా వ్యాపారం" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. కేవలం ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారని సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పొలంలో అడుగుపెట్టని వ్యక్తి, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.చంద్రబాబు పడి లేచిన కెరటం వంటి వారని, అలాంటి నేతకు వార్నింగ్ ఇచ్చే అర్హత, స్థాయి జగన్‌కు ఉన్నాయా? అని మండిపడ్డారు. జగన్ విధ్వంసకర పాలన అందించారు కాబట్టే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి దండయాత్రలు మానుకుని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంలో హృదయాన్ని కదిలించిన కంట కన్నీరు

**చేవెళ్ల**

చేవెళ్ల బస్సు ప్రమాదంలో హృదయాన్ని కలచి వేసే కన్నీటి గాథలు .ముగ్గురు కూతుళ్లను కోల్పోయిన తండ్రి బాధ ఒకవైపు, తల్లిదం డ్రులను కోల్పోయిన చిన్నా రుల బాధ మరోవైపు .నిన్ను సమాజంలో తలెత్తుకునేలాగా చేస్తాం నాయన" అని చెప్పి.. తిరిగిరాని లోకాలకు వెళ్లిపో యారు అంటూ గుండెల విసేలా రోదిస్తున్న ముగ్గురు కూతుళ్లను పోగొట్టుకున్న అం బికా%-%ఎల్లయ్య దంపతులు .మంచి ఉద్యోగం వచ్చాక నిన్ను, అమ్మని హైదరాబాద్ తీసుకుపోయి బాగా చూసు కుంటామని, ముగ్గురు ఒకే బస్సు ఎక్కి మళ్లీ తిరిగి రాలేదు .నా ముగ్గురు కూతుళ్లు బాగా చదివి నన్ను గర్వంగా బతికేలాగా చేస్తామని చెప్పేవారు, డ్రైవింగ్ పనికి వెళ్లినప్పుడు చాయ్ కూడా తాగకుండా 10 రూపాయలు ఉంటే పెన్ను, 20 రూపాయలు ఉంటే నా బిడ్డలకు పుస్తకం కొనొచ్చు అనుకునేవాడినినేను పాత చొక్క వేసుకుంటే నా చిన్నబిడ్డ తిట్టి, కొత్త చొక్క వేసుకోమని, తల దువ్వి, బొట్టు పెట్టి పంపించేది .మంచి సంబంధం చూసి ఘనంగా పెళ్లి చేద్దాం అనుకున్నాను కానీ ముగ్గురిని ఒకే పాడె మీద ఎక్కించి, జిల్లేడు చెట్టుతో పెళ్లి చేస్తానని కలలో కూడా అనుకోలేదు అంటూ గుండెలవిసేలా రోదించిన తండ్రిమరోవైపు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన ఇద్దరు చిన్నారుల బాధ వర్ణనాతీతం.అమ్మకు జ్వరం వచ్చిందని అమ్మమ్మ దగ్గరికి వెళ్లాము, ఆసుపత్రిలో చూపించి వస్తానని, అమ్మను తీసుకుని నాన్న వెళ్లాడు .ఉదయం పది గంటలకు అమ్మనాన్న ఇద్దరు చనిపోయారని వార్త వచ్చింది .అమ్మ నాన్న చనిపోయారని బంధువులంతా ఇంటికి వస్తున్నారు, రెండు రోజులైతే ఎవరూ ఉండరు .ఎంత కష్టమైనా కూలి పనికి పోయి, నా చెల్లెను బాగా చదివించుకుంటానని తల్లిదండ్రులను కోల్పోయిన బాలిక చెప్తున్న మాటలకు కంటతడి పెడుతున్న గ్రామస్తులు.

# కలెక్టరేట్ రూపురేఖలు మారనున్నాయి

## అభివృద్ధి పనులపై కలెక్టర్ వినోద్ కుమార్ పర్యవేక్షణ



రాయల్ జర్నలిజం (బాపట్ల), నవంబర్ 5: జిల్లా కలెక్టరేట్‌ను ఆధునిక సదుపాయాలతో సుందరంగా తీర్చి దిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగుతున్న మరమ్మతు, అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.కలెక్టర్ కార్యాలయం ప్రాంగణం అంతా పర్యటించిన ఆయన, ప్రతి విద్యుత్ స్తంభానికీ ఒక విద్యుత్ దీపం ఏర్పాటు చేయాలని మునిసిపల్ డి.ఇ.కు ఆదేశాలు జారీ చేశారు. డీఎంఎఫ్ నిధులతో కొనసాగుతున్న భవన మరమ్మతు పనుల నాణ్యతను కూడా పరిశీలించారు. వర్షాకాలంలో భవనం పైకప్పు ద్వారా నీరు చొరబడుతోందని గుర్తించిన కలెక్టర్, స్లాబ్‌పై భాగంలో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేయాలని సూచించారు. దస్త్రాల నిల్వ గది లేమి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, భవనం పైభాగంలో ప్రత్యేక రికార్డుల గది నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్‌బీ డి.ఇ.కు సూచించారు. కార్యాలయం భవనం చుట్టుపక్కల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి రాత్రివేళ చీకటి లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిపోయిన రహదారి పనులను నాణ్యతతో, ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ వైపు వస్తున్న రహదారి ఫ్లైఓవర్ ఇరువైపులా కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులు తెలిపారు. ఆయన వెంట డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, మున్సిపల్ డి.ఇ., ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్‌తో కలిసి ఉన్నారు.

# సూర్యలంక బీచ్ ను మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05 : సూర్యలంక బీచ్‌ను అత్యుత్తమ పర్యాటక బీచ్‌లలో ఒకటిగా తీర్చుదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులు సూచించారు. బుధవారం ఆయన సూర్యలంక బీచ్ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో బీచ్‌లో ఏర్పడిన గుంతలు, లోతులు పర్యాటకులకు ప్రమాదకరమని గుర్తించి తాత్కాలికంగా బీచ్ సందర్శనపై నిషేధం విధించామని, అయితే కార్తీక మాసం సందర్భంగా సముద్ర స్నానాల కోసం వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని పరిస్థితులను సమీక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వాతావరణం సాధారణ స్థితికి వస్తుండటంతో, రెండు రోజుల్లో బీచ్ యథాస్థితికి వచ్చే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కి నివేదించారు.

**శుభ్రత, భద్రత, సౌకర్యాలపై కలెక్టర్ ఆదేశాలు**

సూర్యలంక బీచ్‌ను సర్వాంగ సుందరంగా, సురక్షితంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బీచ్‌లో పర్యాటకుల భద్రత కోసం "పర్యాటక మిత్ర" సిబ్బందిని నియమించారని, వారికి యూనిఫామ్‌లు, వాకీటాకీలు ఇవ్వాలని సూచించారు. బీచ్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలకు సీసీ కెమెరాలు, పిఏ సిస్టమ్స్, లైట్లు ఏర్పాటు చేసి, అవన్నీ సూర్యలంక పోలీస్ స్టేషన్‌కు లింక్ చేయాలని ఆయన తెలిపారు. అలాగే తుఫాన్ సమయంలో ఉపయోగించే షెల్టర్‌ను పునరుద్ధరించి ప్రజల రక్షణకు సిద్ధం చేయాలని సూచించారు. లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, తాళ్లు, బీచ్ బగీలు, పవర్ స్ప్రేలు వంటి పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డి.పి.ఓ.కు ఆదేశాలు జారీ చేశారు. పరికరాల కొనుగోలు, నిర్వహణపై విభాగాలు సమన్వయం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.


**"సమగ్ర అభివృద్ధి – సమన్వయమే లక్ష్యం"**

"సూర్యలంక బీచ్‌ను సుందరంగా, సురక్షితంగా, పర్యాటకులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. ప్రతి శాఖా కలిసికట్టుగా పని చేస్తే సూర్యలంక మంచి పర్యాటక కేంద్రంగా పేరు తెచ్చుకుంటుందని కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు,



తహసిల్దార్ సలీమా, సూర్యలంక ఎస్‌హెచ్‌ఓతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు పరిహారం తక్షణమే పంపిణీ చేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05 : మొంథా తుపానుతో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏ ఆలస్యం లేకుండా అందాలన్నారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన 9,956 మంది బాధితులకు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, అలాగే 13,074 మంది మత్స్యకారులు, 8,260 మంది చేనేత కార్మికులు పరిహారం పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. "పరిహారం పంపిణీ ప్రక్రియలో జాప్యం జరగకూడదు. ఎవరు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పంట నష్టం అంచనాలు వేగంగా పూర్తి చేయాలి**

కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జరిగిన పంట నష్టాల అంచనా సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 18,486 మంది రైతుల భూములు సర్వే చేయబడ్డాయని, మొత్తం 36,818 ఎకరాల భూమిలో పంటలకు నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు. అందులో 12,888 ఎకరాలలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారిక నివేదికలు వచ్చాయని, మిగిలిన ప్రాంతాల్లో సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, పొగాకు పంట నష్టాలను ప్రత్యేకంగా నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. కలెక్టర్ వివరించిన ప్రకారం, బాపట్ల జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ఇప్పటివరకు 1,66,263 ఎకరాల పంటల సాగు వివరాలు నమోదయ్యా యి. క్రాప్ బుకింగ్ ప్రక్రియలో అధికా రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా 1,060 గ్రామాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, డీఎస్ఓ జమీర్ బాషా, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, మార్క్‌ఫెడ్ జిఎం కరుణశ్రీ, తహసిల్దార్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి... జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05 : ఈ క్రాప్ లో నమోదైన పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ క్రాప్ లో నమోదైన పంటను బుధవారం, కంకటపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 2 లో ఈ క్రాప్ 5.9 వర్షన్, ఈ పంట యాప్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన మన్నెం నిమ్మి కి చెందిన 3 ఎకరాల 19 సెంట్ల పొలంలో వేసిన వరి పైరును ఆయన పరిశీలించారు. మన్నెం నిమ్మి కి ఆయన ఫోన్ చేసి పంట వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గ్రామ సర్పంచ్ కి తెలిపారు. గ్రామంలో ఎవరు కూడా ఆరుబయట మలవిసర్జన చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామంలో రెండు డొంకల్లో రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ జిల్లా కలెక్టర్ ను కోరగా, గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటే, రోడ్ల నిర్మాణం చేపడతామని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల వ్యవసాయ అధికారి శారద, కంకటపాలెం సర్పంచ్ మద్దిరాల వందనం, వీఆర్ఓ సుధారాణి, వి ఏ ఏ షబీనా మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి







రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 05 : స్థానిక బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం పట్టణంలోని ఇమ్మడిశెట్టి వారి పాలెం నివాసి ఇమ్మడిశెట్టి నాగాంజనేయులు (50) గా గుర్తి0చారు, నాగాంజనేయులు బుధవారం ఉదయం తన పొలాల వద్దకు పర్యవేక్షణకై వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన ద్విచక్రవాహనంపై మద్దిబోయినవారి పాలెం రహదారి వద్ద మలుపు తీసుకుంటుండగా చీరాల వైపు నుండి కర్లపాలెం దిశగా వేగంగా వస్తున్న మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబరు గల కారు వెనకనుంచి ఢీకొట్టడంతో నాగాంజనేయులుకు బలమైన దెబ్బతగిలి కాలు మడిమ వరకు తెగి రోడ్డుపక్కన పడిపోయింది. తీవ్ర గాయాలతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న బాపట్ల రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఆ బ్యాంక్‌కు షాకిచ్చిన కోర్టు.. రూ.30 లక్షలుం రూ.28 వేలు చెల్లించాల్సిందే



గుంటూరు: జిల్లా వినియోగదారుల కమిషన్, రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డు కుటుంబానికి బీమా పరిహారం చెల్లించాలని యాక్సెస్ బ్యాంకుకు ఆదేశాలు జారీ చేసింది. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు వచ్చిందని బ్యాంకు నిరాకరించడంతో బాధితురాలు కమిషన్‌ను ఆశ్రయించారు. అలాగే, రిజిస్టర్డ్ పోస్టును సరిగ్గా అందించనందుకు పోస్టల్ శాఖకు కూడా నష్టపరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెూంగార్డు కుటుంబానికి బీమా పరిహారం చెల్లింపుపై వినియోగదారుల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. సత్తెనపల్లి మండలం గుడిపూడికి చెందిన మాలే కళ్యాణ్ ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. 2022 జూన్ 16న రోడ్డు ప్రమాదంలో కళ్యాణ్ చనిపోయారు. ఆయన భార్య కళ్యాణ్‌కు రావాల్సిన బీమా పరిహారంతోపాటు ఇతర రాయితీలు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పోలీస్‌శాఖ నుంచి రావాల్సిన డబ్బులు వచ్చాయి. పోలీసు యంత్రాంగం ఇతర రాయితీలు మంజూరు చేసినప్పటికీ, బీమా పరిహారం విషయంలో బ్యాంకు నుంచి అడ్డంకులు వచ్చాయి.కళ్యాణ్‌కు బీమా చెల్లించాల్సిన ప్రైవేట్ బ్యాంకు, గడువు ముగిశాక దరఖాస్తు అందిందని చెప్పి నిరాకరించింది. బాధితురాలు, పోలీసు ఉన్నతాధికారులు న్యాయం కోసం వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సభ్యుడు పున్నారెడ్డి కీలక తీర్పు ఇచ్చారు. మరణించిన రోజు నుంచి వడ్డీతో సహా పూర్తి బీమా మొత్తాన్ని చెల్లించాలని బ్యాంక్‌ను ఆదేశించారు. అలాగే నష్టపరిహారంగా రూ.25 వేలు, ఖర్చుల కోసం రూ.3 వేలు ఆరువారాల్లోగా చెల్లించాలని బ్యాంకును ఆదేశించారు. మరి వినియోగదారుల కమిషన్ తీర్పుపై బ్యాంక్ ఎలా స్పందిస్తుందో చూడాలి.అలాగే రిజిస్టర్డ్ పోస్టును సరిగ్గా అందించనందుకు పోస్టల్ శాఖ నష్టపరిహారం చెల్లించాలని గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషనర్ ఆదేశించారు. బుడంపాడుకు చెందిన నలగాల బులి అంకుల్ అనే వ్యక్తి.. గుంటూరు లాలాపేటలో నివసించే ఒక మహిళకు కొంత డబ్బు ఇచ్చారు. కొంతకాలత తర్వాత ఆ మహిళ అంకుల్‌కు తిరిగి ఆ డబ్బుల్ని చెల్లించేందుకు చెక్ ఇచ్చారు.. కానీ ఆ చెక్ చెల్లలేదు.. ఈ క్రమంలో అంకుల్ కోర్టును ఆశ్రయించారు.. మహిళపై ప్రైవేటు కేసు పెట్టారు. విచారణ జరిపిన కోర్టు రిజిస్టర్డ్ పోస్టులో మహిళకు నోటీసు పంపింది. అయితే పోస్టుమేన్ ఆ నోటీసును తిరిగి కోర్టుకు పంపారు.. ఆ అడ్రస్‌లో ఆమె లేదనే కారణంతోనే ఇలా చేశారు.అయితే మహిళ ఆ అడ్రస్‌లోనే ఉన్నారని కోర్టుకు తెలియడంతో ఒక లాయర్ ద్వారా మరోసారి నోటీసు పంపింది. ఈ క్రమంలో కోర్టు పంపిన నోటీసును పోస్టుమేన్ ఉద్దేశపూర్వకంగా మహిళఖు అందజేయలేదని అంకుల్ జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన వినియోగదారుల కమిషన్ పోస్టల్ శాఖ బాధ్యత వహించాలని తీర్పు చెప్పింది. పిటిషనర్‌కు పోస్టల్ శాఖ రూ.10 వేల నష్టపరిహారం చెల్లించాలని.. అలాగే లాయర్‌కురూ.1000, కేసు ఖర్చులకు రూ.2000 ఆరు వారాల్లోగా చెల్లించాలని ఆదేశించారు.

# ఏపీలో డ్వాక్రా మహిళలకు శుభవార్త..



అమరావతి :డ్వాక్రా మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అద్భుత అవకాశం కల్పించింది. లైసెన్స్ ఉన్నవారు స్వయం ఉపాధి పొందేలా, మెప్మా ద్వారా ఈ-బైక్‌లు అందిస్తోంది. ర్యాపిడోతో కలిసి 'పింక్ మొబిలిటీ' పేరుతో ఈ పథకం అమలులో ఉంది. ఎలాంటి పెట్టుబడి లేకుండా రుణం, మూడు నెలల పాటు ఛార్జీల మినహాయింపుతో నెలకు రూ.25-30 వేల ఆదాయం సంపాదించవచ్చు. అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు బంపరాఫర్ ప్రకటించింది. లైసెన్స్ ఉండి ద్విచక్ర వాహనం నడిపేవారు స్వయం ఉపాధి పొందేలా అవకాశం కల్పిస్తోంది. మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఈ-వాహనాలిచ్చి (ఎలక్ట్రిక్ బైక్‌లు) మహిళలకు తోడ్పాటు అందిస్తుంది.. వారు ఆర్థిక ప్రగతి సాధించేలా అండగా ఉంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే డ్వాక్రా మహిళలకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. మెప్మా ర్యాపిడోతో కలిసి ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల 'పింక్ మొబిలిటీ' పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అర్హత ఉన్న మహిళలకు ర్యాపిడో వాహనాలు అందిస్తారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నార. డ్వాక్రా మహిళలకు ఎలాంటి పెట్టుబడి లేకుండానే రుణం కూడా ఇస్తారు. రాష్ట్రంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. మహిళలు సొంతంగా వాహనాలు కొనుగోలు చేసి, ర్యాపిడోలో రైడర్లుగా చేరవచ్చు. మహిళలు రుణం తీసుకుని తమకు నచ్చిన వాహనాన్ని కొనుక్కోవచ్చు. తక్కువ ధరకే వాహనాలు దొరికేలా ర్యాపిడో వివిధ సంస్థలతో ఒప్పందం చేసుకుంది. ఈ పథకంలో చేరిన మహిళా రైడర్లకు మొదటి మూడు నెలల పాటు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. ఇలా నెలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం సంపాదించవచ్చు. పట్టణాల్లో పికప్, డ్రాపింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి.. వాహనాలు నిలిపేందుకు అవకాశం కల్పిస్తారు. అంతేకాదు నెలకు 300 బుకింగ్స్ వచ్చేలా ప్రోత్సహిస్తారు. మూడు నెలల పాటు నెలకు రూ.500 చొప్పున అదనంగా రూ.1,500 కూడా అందిస్తారు.డ్వాక్రా మహిళలకు కేవలం బైక్‌లు మాత్రమే కాదు ఆటోలు కూడా తీసుకునే అవకాశం ఉంది. మహిళలు స్వయం ఉపాధి కింద బైక్, స్కూటీ, ఆటోలను డ్వాక్రా గ్రూప్ ద్వారా తీసుకుంటే సబ్సిడీ కూడా అందిస్తారు. స్కూటీ, బైక్ తీసుకునేవారికి రూ.12 వేలు.. అదే ఆటో అయితే రూ.30 వేలు సబ్సిడీ ఇస్తారు. మహిళలు మరిన్ని వివరాల కోసం ఆయా జిల్లాల్లోని మెప్మా అధికారుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఈ పథకం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ మేరకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.. కేవలం 15 రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తారు అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి వంటి పలు ప్రధాన నగరాల్లో మహిళలు ఇలా ఉపాధి పొందుతున్నారు. వీరు ప్రతి నెలా డబ్బులు సంపాదిస్తూ ఇంటి ఖర్చులు, పిల్లల చదువులకు చేదోడుగా ఉంటున్నారు.


# ఏపీలో విద్యార్థులకు తీపికబురు.. ఫీజులపై కీలక నిర్ణయం..

## కాలేజీలకు సీరియస్ వార్నింగ్, రూ.15 లక్షల ఫైన్





అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరికలు జారీ చేసింది. ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, అధిక ఫీజులు వసూలు చేయడం వంటి చర్యలపై చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.15 లక్షల జరిమానాతో పాటు గుర్తింపు రద్దు చేస్తామని తెలిపింది. మరోవైపు, ఐటీఐల ఆధునికీకరణకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు, విద్యాశాఖ అధికారుల ఫిన్‌లాండ్ పర్యటన వంటి అంశాలు కూడా వార్తల్లో ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రైవేట్ యూనివర్శిటీలను ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, నిర్ణీత ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్న విద్యాసంస్థలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది. ఏదైనా కాలేజీ, విశ్వవిద్యాలయం నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.15 లక్షల జరిమానా విధించడంతో పాటు గుర్తింపు రద్దుకు సిఫారసు చేస్తామని తెలిపింది. ప్రవేశాల సమయంలో సర్టిఫికెట్లను పరిశీలించి, వెంటనే ఇచ్చేయాలంది. అదనంగా వసూలు చేసిన ఫీజులను వెనక్కు ఇవ్వాలని ప్రిన్సిపళ్లకు, రిజిస్ట్రార్లకు సూచించింది.మరోవైపు ఐటీఐల ఆధునికీకరణకు రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పరివర్తన పథకం కింద ఐటీఐలను ఆధునీకరించనున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. మరో ఏడుగురు అధికారులు సభ్యులుగా.. ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ సభ్య కార్యదర్శిగా ఉంటారు. ఈ మేరకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటుపై ఉత్తర్వులు జారీచేసింది.ఈ నెల 6 నుంచి విద్యాశాఖ అధికారుల ఫిన్‌లాండ్‌కు పర్యటనకు వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల, ఉన్నత, సాంకేతిక విద్యా శాఖ ఉన్నతాధికారులు ఫిన్‌లాండ్‌లో పర్యటిస్తారు. ఈ నెల 6 నుంచి 12 వరకు ఫిన్లాండ్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విద్యా రంగంలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసేందుకు పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాస రావుతో పాటుగా కళాశాల, సాంకేతిక విద్యా శాఖల డైరెక్టర్లు నారాయణ భరత్ గుప్తా, గణేష్ కుమార్‌లు ఫిన్లాండ్‌కు వెళ్లనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ కింద డబ్బులు విడుదల య్యాయి. ఈ మేకు రూ.2,637.18 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మూడో త్రైమాసికానికి సంబంధించి సబ్సిడీ కింద ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు భృతి చెల్లించే పథకం కోసం రూ.2.26 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వు జారీచేసింది. ఇదే పథకానికి రూ.10.27 కోట్ల అదనపు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఏపీలో ఐదు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ల పరిధిలో 76 పశువుల వసతి గృహాలు (హాస్టళ్లు) మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ మేరకు మార్గదర్శకాలను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ జారీ చేశారు.

# వెనక్కి తగ్గిన చైనా.. ట్రంప్-జిన్‌పింగ్ భేటీ తర్వాత అమెరికాపై 24 శాతం సుంకాల ఎత్తివేత.. అప్పటి వరకు మాత్రమే!



న్యూఢిల్లీ : వాణిజ్యం విషయంలో అమెరికా- చైనా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇరు దేశాలు పరస్పరం భారీగా సుంకాలు విధించుకుంటూ ప్రపంచ వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టినప్పుడు ఈ సుంకాల యుద్ధం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇటీవలే ట్రంప్-జిన్‌పింగ్ భేటీ అయ్యారు. ఈ సమావేశానంతరం కీలక పరిణామం చోటు చేసుకుంది. చైనా వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. అమెరికా ఉత్పత్తులపై 24 శాతం అదనపు సుంకాలను ఎత్తివేసింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. అగ్రరాజ్యాల మధ్య జరిగిన సుదీర్ఘ వాణిజ్య యుద్ధంలో చైనా కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 24 శాతం అదనపు సుంకాన్ని ఒక ఏడాది పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం వెలువడటం ప్రపంచ వాణిజ్యంలో ఉద్రిక్తత తగ్గుముఖం పడుతుందనే సంకేతాలను ఇస్తోంది. అమెరికా విషయంలో చైనా వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అయితే అదనపు సుంకాల నిలిపివేత ఏడాది పాటు మాత్రమే అని చెప్పడం కొసమెరుపు.ట్రంప్ ప్రభుత్వ హయాంలో చైనా నుంచి వచ్చే వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధించడంతో ట్రేడ్ వార్ మొదలైంది. చైనా కూడా ప్రతిగా అమెరికా వస్తువులపై భారీగా సుంకాలు వేయడంతో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలతో పాటు ప్రపంచ వాణిజ్యం తీవ్రంగా ప్రభావితమైంది. ఈ సుంకాల పరంపర ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను దెబ్బతీసింది. ఇటువంటి పరిస్థితులలో చైనా తాజా నిర్ణయం వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించే దిశగా వేసిన మొదటి అడుగుగా కనిపిస్తోంది.చైనా స్టేట్ కౌన్సిల్ టారిఫ్ కమిషన్ ప్రకటన ప్రకారం.. అమెరికా వస్తువులపై విధించిన 24 శాతం అదనపు సుంకాల నిలిపివేత తక్షణమే అమల్లోకి తీసుకొచ్చారు. ఈ నిర్ణయం ఒక సంవత్సరం పాటు అమలులో ఉంటుంది. అయితే, ఇప్పటికే ఉన్న 10 శాతం సుంకాలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయి. ఈ నిర్ణయం ద్వారా ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు స్థిరీకరణ దిశగా అడుగులు వేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతిదారుగా ఉన్న చైనా ఎంపిక చేసిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై ఉన్న 15 శాతం సుంకాన్ని సైతం నవంబర్ 10 నుంచి ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం సోయాబీన్స్, మొక్కజొన్న, గోధుమలు, పంది మాంసం వంటి ఉత్పత్తులను ఎగుమతి చేస్తోన్న అమెరికా రైతులకు లబ్ధి చేకూర్చనుంది.గతవారం చైనా ప్రెసిడెంట్ షీ జిన్‌పింగ్- అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశం అద్భుతంగా జరిగిందని, ఇది అమెరికా- చైనా సంబంధాలకు సరికొత్త ఆరంభం అని ట్రంప్ ప్రకటించిన కొద్ది రోజులకే చైనా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అమెరికా విషయంలో చైనా కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. అయితే, అదనపు సుంకాలను మాత్రమే నిలిపివేయడం, ఏడాది మాత్రమే నిర్ణయం అమలులో ఉంటుందని చెప్పడం గమనార్హం.

# ఏపీలో పంచాయతీలకు మహర్దశ.. గ్రామాల రూపురేఖలు మారబోతున్నాయి..



అమరావతి : గ్రామీణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు చేస్తోంది. అందులో భాగంగా క్లస్టర్ వ్యవస్థ రద్దు చేసి.. పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ప్రకటించింది. వీటిని నాలుగు గ్రేడ్‌లుగా వర్గీకరించింది. పంచాయతీ కార్యదర్శులను.. పంచాయతీ అభివృద్ధి అధికారులుగా (పీడీఓ) మార్చింది. జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులతో పాటు కొత్త ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల ఈ సంస్కరణలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలపగా.. తాజాగా అమలుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తోంది. ఈ క్రమంలోనే క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి.. పంచాయతీలను స్వతంత్ర పరిపాలన యూనిట్లుగా ప్రకటించింది. వాటిని నాలుగు గ్రేడ్లుగా విభజించిన ప్రభుత్వం.. పంచాయతీ కార్యదర్శుల పేర్లను పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (పీడీఓ) నామకరణం చేసింది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు.. వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సంపూర్ణ సంస్కరణలు తీసుకువస్తున్నట్లు గతంలో ప్రతటించిన ప్రభత్వం.. ఇప్పుడు వాటి అమలుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్.. ఇందుకు సంబంధించి ఉత్తర్వులను మంగళవారం (నవంబర్ 4) జారీ చేశారు. కొత్త పంచాయతీ వ్యవస్థ ప్రకారం.. ఇప్పటివరకు ఉన్న 7,244 క్లస్టర్ల స్థానంలో.. 13,351 గ్రామ పంచాయతీలను ఇకపై స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా వ్యవహరిస్తారు. పురపాలక సంఘాల తరహాలో.. ప్రతి పంచాయతీలోనూ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధి దీపాలు, ఇంజినీరింగ్, ఆదాయం, పన్ను వసూళ్ల విభాగాలు ఉంటాయి. ఈ మేరకు గతంలో చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఇటీవల ఆమోదించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వ్యవస్థ అమలుకు తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.కొత్త సంస్కరణల ప్రకారం.. గ్రామ పంచాయతీలను స్పెషల్ (రూరల్ అర్బన్) , గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 అనే నాలుగు గ్రేడ్లుగా వర్గీకరించారు. పట్టణాలకు సమీపంలోని మైదాన ప్రాంతాల్లో.. కనీసం 10,000 జనాభాతో పాటు కోటి రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలను ఇక మీదట రూరల్ అర్బన్ (రూర్బన్) పంచాయతీలుగా పరిగణిస్తారు. ఇలాంటివి 359 పంచాయతీలు ఉన్నాయి. ఇక గ్రేడ్-1 కింద 3,082 పంచాయతీలు, గ్రేడ్-2 పరిధిలోకి 3,163 పంచాయతీలు, గ్రేడ్-3లోకి 6,747 పంచాయతీలు వస్తాయి.ఈ సంస్కరణల్లో భాగంగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శుల పోస్టులను.. డిప్యూటీ ఎంపీడీవో క్యాడర్‌లో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా గ్రామాల కార్యదర్శులను మూడు గ్రేడులుగా విభజిస్తారు. ఇక రూర్బన్ పంచాయతీల్లో మెరుగైన పరిపాలన కోసం.. జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు 359 మందికి.. సీనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ ఇచ్చి రూర్బన్ గ్రేడ్ పంచాయతీల్లో నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు గ్రామాల్లో సర్పంచ్, కార్యదర్శి, గుమస్తా, పారిశుద్ధ్య కార్మికులు మాత్రమే ఉండేవారు. ఇకపై ప్రతి పంచాయతీలోనూ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధి దీపాలు, ఇంజినీరింగ్, ఆదాయం విభాగాలు ఉంటాయి. ఇక డిజిటల్ అసిస్టెంట్లతో పంచాయతీల్లో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు చేస్తారు. ఇక పంచాయతీల్లో కార్యదర్శుల ఖాళీలను 2025-26 ప్యానల్‌కు ముందే నింపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ సంస్కరణలతో పంచాయతీల్లో కొత్త ఉద్యోగాలురానున్నాయి. కొత్తగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అటెండర్లు, స్వీపర్లు, క్లర్క్/ బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాచ్‌మెన్, స్కావెంజర్లు, ఎలక్ట్రీషియన్/ ఫిట్టర్ వంటి ఉద్యోగాలు కూడా రానున్నాయి. ఏరికోరి పంచాయతీరాజ్ శాఖను తీసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆయన సూచనల మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపింది.

# మగాళ్లకూ రక్షణ లేదు.. 45 ఏళ్ల వ్యక్తిపై నలుగురు యువకులు లైంగిక దాడి

హైదరాబాద్ నగరంలో దారుణం చేటు చేసుకుంది. లిఫ్ట్ అడిగిన ఓ 45 ఏళ్ల వ్యక్తిని కారులో ఎక్కించుకున్న నలుగురు యువకులు లైంగికంగా వేధించి, దారుణంగా హత్య చేశారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో ఎనిమిది సార్లు పొడిచి చంపారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలకే కాదు.. పురుషులకు కూడా రక్షణ లేకుండా పోయింది. అందుకు హైదరాబాద్ నాచారంలో మూడు రోజుల క్రితం జరిగిన పెయింటర్ హత్యే నిదర్శనం. లిఫ్ట్ అడిగిన 45 ఏళ్ల వ్యక్తిని కారులో ఎక్కించుకున్న నలుగురు యువకులు.. అతడిని లైంగికంగా వేధించి, దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో సంచలన విషయాలను నాచారం పోలీసులు వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్ కల్యాణపురికి చెందిన 45 ఏళ్ల వ్యక్తి పెయింటర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 2న రాత్రి 9 గంటల సమయంలో జిల్లెలగూడలోని తన సోదరుడి ఇంటికి వెళ్లి.. అర్ధరాత్రి 12.30 గంటలకు తన ఇంటికి బయలుదేరాడు. ఒంటి గంట ప్రాంతంలో ఎల్బీ నగర్‌కు చేరుకున్న అతను.. కల్యాణపురికి వెళ్లేందుకు వాహనం కోసం ఎదురు చూస్తున్నాడు. అదే సమయంలో అటువైపుగా వచ్చిన ఒక కారును ఆపి.. ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు లిఫ్ట్ ఇవ్వాలని అభ్యర్థించాడు.ఆ కారులో నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన మహమ్మద్ జునైద్ అలియాస్ జాఫర్ (18), షేక్ సైపుద్దీన్ (18), పొన్నా మణికంఠ (21) మల్లాపూర్‌కు చెందిన ఒక మైనర్ ఉన్నారు. అతడిని లిఫ్ట్ ఇచ్చిన ఆ యువకులు కారు ఎక్కించుకున్నప్పటి నుంచే పెయింటర్‌ను లైంగికంగా వేధించడం మొదలుపెట్టారు. యువకులు వేధింపులకు పాల్పడుతుండగా.. పెయింటర్ సహకరించకపోవడంతో అతనిపై దాడి చేశారు. కారు ఎన్‌జీఆర్ఐ వద్దకు చేరుకోగానే.. వేగాన్ని తగ్గించడంతో పెయింటర్ కారులోంచి దూకి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. కానీ ఆ ప్రయత్నం విఫలమైంది. యువకులు అతడిని పట్టుకుని బలవంతంగా కారులో నాచారం పారిశ్రామికవాడలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు.అక్కడ నిందితులు అతనిపై కత్తితో ఏకంగా ఎనిమిది సార్లు పొడిచి దారుణంగా హత్య చేశారు. పెయింటర్ చనిపోయి ఉంటాడని భావించి నలుగురు యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉదయం 5.30 గంటల సమయంలో చలనం లేకుండా పడివున్న వ్యక్తిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పెయింటర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా.. అతను అపస్మారక స్థితిలోకి వెళ్లే ముందు తనను యువకులు లైంగికంగా హింసించారని చివరి మాటలుగా చెప్పి మరణించాడు.ఈ సమాచారం ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆ కారును, అందులోని నలుగురు యువకులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ దారుణ సంఘటన సమాజంలో వ్యక్తుల భద్రతపై, ముఖ్యంగా అపరిచితుల నుంచి లిఫ్ట్ తీసుకోవడం వంటి సాధారణ కార్యకలాపాలపై తీవ్రమైన ఆందోళనలను పెంచుతోంది.

## జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ ముందంజ ..10 శాతం వృద్ధి, దేశంలోనే టాప్ 2 స్టేట్‌గా రికార్డ్





అమరావతి : జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వస్తువుల ధరలు తగ్గినా.. తెలంగాణలో పన్ను వసూళ్లు అనూహ్యంగా పెరిగాయి. తాజా నివేదిక ప్రకారం.. దేశంలో రెండో స్థానంలో నిలిచిన తెలంగాణ.. అంచనాలను మించి 10 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ సానుకూల వృద్ధి కేంద్ర బడ్జెట్ అంచనాలను మించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల కారణంగా వస్తువుల ధరలు దిగివచ్చాయి. కొన్ని వస్తువులపై జీఎస్టీని పూర్తిగా తొలగించగా.. మరికొన్నింటి శ్లాబులు తగ్గించారు. అయితే దీనివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు తగ్గుతాయని.. నష్టాలు కూడా వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనాలు వేశారు. అయితే జీఎస్టీ పన్ను రేట్లు తగ్గినా.. వసూళ్లు మాత్రం తగ్గట్లేదు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల లబ్ధి పొందిన అతిపెద్ద రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా నిలిచింది. తాజా 'ఎకోరాప్' నివేదిక ప్రకారం.. జీఎస్టీ వసూళ్లలో అనూహ్య వృద్ధిని నమోదు చేసి దేశంలోనే రెండో స్థానం దక్కించుకుంది. జీఎస్టీ రేట్ల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఆదాయంలో 7 శాతం నష్టాన్ని అంచనా వేసిన తెలంగాణ రాష్ట్రం.. దానికి భిన్నంగా 10 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2025 అక్టోబర్ నెలలో తెలంగాణ జీఎస్టీ ద్వారా రూ.5,726 కోట్లు వసూలు చేసింది. ఇది అంతకుముందు సంవత్సరం (2024 అక్టోబర్) వసూలు చేసిన రూ.5,211 కోట్లతో పోలిస్తే 10శాతం అధికం. రాష్ట్రం అంచనా వేసిన నెలవారీ రూ.583 కోట్ల నష్టానికి బదులు.. ఏకంగా రూ.783 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఎకోరాప్ నివేదిక ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ 8%-%9 శాతం వార్షిక జీఎస్టీ వృద్ధి రేటును నమోదు చేసే అవకాశం ఉంది.ఈ జాబితాలో కర్ణాటక 10 శాతం వృద్ధితో అగ్రస్థానంలో నిలవగా.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తెలంగాణకు సమానంగా 8%-%9శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా. కర్ణాటక రాష్ట్రం నెలవారీ రూ.7,083 కోట్ల నష్టాన్ని అంచనా వేసినా.. అది కూడా 10శాతం వృద్ధిని చూసింది. పంజాబ్ 4 శాతం వృద్ధిని నమోదు చేసింది. పశ్చిమ బెంగాల్‌లో స్వల్పంగా 1 శాతం క్షీణత కనిపించగా.. కేరళలో జీఎస్టీ ఆదాయం 2 శాతం తగ్గింది.జీఎస్టీ కౌన్సిల్ డేటా ప్రకారం.. ధరల సవరణల తర్వాత చాలా రాష్ట్రాలు సానుకూల వృద్ధిని కనబరిచాయి. దేశీయ జీఎస్టీ వసూళ్ల అంచనాల ఆధారంగా చూస్తే.. రాష్ట్రాలు అక్టోబర్ 2025లో చూపిన వృద్ధిని ఇలాగే కొనసాగిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం జీఎస్టీ ఆదాయాలు కేంద్ర బడ్జెట్‌లో అంచనా వేసిన ప్రొజెక్షన్లను మించిపోయే అవకాశం ఉందని ఎకోరాప్ నివేదిక పేర్కొంది. గతంలో 2018 జూలై, 2019 అక్టోబర్ నెలల్లో జీఎస్టీ రేట్ల మార్పుల తర్వాత కూడా స్వల్ప సర్దుబాటు దశ అనంతరం.. ఆదాయాలు నెలవారీ 5-6శాతం వృద్ధి చెందాయని నివేదిక గుర్తు చేసింది. ప్రస్తుత రేట్ల తగ్గింపు వల్ల స్వల్పకాలంలో 3%-%4 శాతం క్షీణత ఉన్నప్పటికీ.. మొత్తం జీఎస్టీ పన్ను పరిధిని బలోపేతం చేసిందని, భవిష్యత్తులో స్థిరమైన వృద్ధికి ఇది మార్గం సుగమం చేస్తుందని నివేదిక వెల్లడించింది.

## జంతు ప్రేమికులకు గుడ్‌న్యూస్.. పులులను లెక్కించేందుకు అవకాశం.. త్వరపడండి

హైదరాబాద్: వన్యప్రాణి ప్రేమికులకు తెలంగాణ ప్రభుత్వం అద్భుత అవకాశం కల్పిస్తోంది. పులులు, ఇతర వన్యప్రాణులను లెక్కించే కార్యక్రమంలో వాలంటీర్లుగా పాల్గొనేందుకు ఆహ్వానం పలుకుతోంది. నవంబర్ 3 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. 2026లో జరగనున్న అఖిల భారత పులుల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా ఈ అవకాశం కల్పిస్తున్నారు. 18-60 ఏళ్ల మధ్య వయస్కులు, శారీరక సామర్థ్యం ఉన్నవారు ఈ సర్వేలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అయితే సర్వేలో పాల్గొన్నందుకు ఎలాంటి జీతం చెల్లించరు. ఆ వివరాలు..మీకు వన్యప్రాణులంటే ఇష్టమా.. అడవిలో తిరిగి రావాలని భావిస్తున్నారా.. అయితే మీలాంటి వారి కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని తీసుకు వచ్చింది. అడవిలో తిరుగుతు.. పులలతో పాటు ఇతర వన్యప్రాణులను లెక్కించే అవకాశం కల్పిస్తోంది. ఈమేరకు వన్యప్రాణుల సంరక్షణ అధికారి ఈలు సింగ్ మేరు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం కోసం నవంబర్ 3 నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యింది. నవంబర్ 22వ తేదీతో గడువు ముగియనుంది. ఆసక్తి ఉన్నవారు ఆ లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.అఖిల భారత పులుల లెక్కింపు (ఏఐటీఈ) 2026లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈలు సింగ్ తెలిపారు. యువత, విద్యార్థులు, వన్యపాణి అభిమానులు.. వాలంటీర్లుగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద వన్యప్రాణి సర్వేగా రికార్డు సృష్టించనుందన్నారు. 2022 లెక్కల ప్రకారం.. దేశంలో పులుల సంఖ్య 3,967గా ఉంది.ఈ సారి రాష్ట్రంలోని సుమారు 26,000 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో ఈ వన్య ప్రాణి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరి 17వ తేదీ నుంచి ఈ పులుల గణన కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమం జనవరి 23 వరకు అనగా వారం రోజుల పాటు కొనసాగనున్నది. ఈ మెగా సర్వేలో వాలంటీర్లదే కీలక పాత్ర అన్నారు ఈలు సింగ్ మేరు. ఫారెస్ట్ ఆఫీసర్లతో కలిసి పులుల ఉనికిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. ఏడు రోజుల పాటు అడవుల్లో 'ట్రాన్సక్ట్ వాక్స్' చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికైన వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.వాలంటీర్లుగా పాల్గొనాలని భావించిన వారి వయసు 18 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలని.. రోజుకు 10-15 కిలోమీటర్లు నడిచే సామర్థ్యం ఉండాలని తెలిపారు. అలానే రిమోట్ ఫారెస్ట్ క్యాంపుల్లో వారం రోజుల పాటు ఉండటానికి సిద్ధమై రావాలని తెలిపారు. అలానే ఈకార్యక్రమం పూర్తిగా ప్రో-బోనో (సేవా)అని.. అంటే దీనిలో పాల్గొన్నందుకు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వరని వెల్లడించారు. వసతి, ఫీల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వంటి వాటి గురించి మాత్రమే రాష్ట్ర అటవీశాఖ చూసుకుంటుందని ఈలు సింగ్ స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్: https: //tinyurl.com/aite2026tg అని.. సందేహాలుంటే టోల్ ఫ్రీ: 18004255364 కాల్ చేయవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థుల ఆలస్యం చేయకుండా వెంటనే అప్లై చేసుకొండి.

## ఏపీ ప్రజలకు సూపర్ న్యూస్.. ఇకపై ప్రతి శుక్రవారం, కీలక ప్రకటన



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు 'మన మిత్ర' వాట్సాప్ సేవలపై అవగాహన కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి శుక్రవారం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ఈ డిజిటల్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో వివరిస్తారు. దీని ద్వారా మన మిత్ర ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యం. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజలకు డిజిటల్ సేవలు చేరువ కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ప్రజల్లో మన మిత్ర వాట్సాప్ సేవలపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో ప్రతి శుక్రవారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ ప్రారంభిస్తోంది. ఏపీ ప్రభుత్వం 2025 నవంబర్ 7 (శుక్రవారం) నుంచి "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత సేవలపై డోర్ టు డోర్ క్యాంపెయిన్ ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం రాష్ట్రంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలలో కొనసాగుతుంది. ప్రతి కుటుంబానికి మన మిత్ర యాప్ సేవల అవగాహన కల్పించడం, వాట్సాప్ ద్వారా డిజిటల్ సేవల వినియోగాన్ని పెంచడం. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ప్రతి శుక్రవారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తారు. వాట్సాప్ ద్వారా సేవలు ఎలా పొందాలో ప్రదర్శన చేస్తారు. పాంప్లేట్లు పంపిణీ చేసి, QR కోడ్‌లను పంపిస్తారు. కవర్ చేసిన ఇళ్ల సంఖ్య, నమోదైన పౌరుల వివరాలు నమోదు చేస్తారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ సమన్వయం చేస్తారు. అన్ని ఇళ్లు కవర్ చేసేలా ప్లాన్ చేశారు. వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్లు, వార్డ్ రెవెన్యూ సెక్రటరీలో రెవెన్యూ, ల్యాండ్ సంబంధిత సేవలపై అవగాహన కల్పిస్తారు.ఎనర్జీ అసిస్టెంట్లు, ఎనర్జీ సెక్రటరీలు విద్యుత్ బిల్లులు, కొత్త కనెక్షన్లు, ఫిర్యాదులపై వాట్సాప్ సేవల గురించి వివరిస్తారు. అగ్రకల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, వెటర్నరీ, ఫిషరీస్, ఏఎన్ఎం, వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆయా శాఖల వారీగా వాట్సాప్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు కార్యక్రమ ప్రగతిని పర్యవేక్షించి, నవంబర్ 8 నాటికి రిపోర్ట్ పంపిస్తారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అవసరమైన లాజిస్టిక్స్, ప్రచారం, సపోర్ట్ అందిస్తారు. ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా మన మిత్రను తీసుకొచ్చింది. చాలామంది ప్రజలకు దీనిపై అవగాహన లేదు. ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి శుక్రవారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ ప్రారంభించబోతోంది.


## ఏపీలో ఆ రైతులందరికి గుడ్‌న్యూస్.. బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ

అమరావతి : కేంద్రం దేశంలో జీవవైవిధ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం సాగు చేస్తున్న 198 మంది రైతులకు, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బీఏ) రూ.3 కోట్లు విడుదల చేసింది. 'యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ ఫ్రేమ్‌వర్క్' కింద ఈ నిధులు అందిస్తున్నారు. చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల రైతులు లబ్ధి పొందుతారు. దేశంలో జీవవైవిధ్యాన్ని పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం సాగు చేస్తున్న రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు చెందిన 198 మంది రైతులు, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కలిపి మొత్తం రూ.3 కోట్లు అందనున్నాయి. ఈ ఆర్థిక సహాయం, రైతులు సరఫరా చేసిన ఎర్రచందనం కలప పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఎర్రచందనం దిగుబడిని బట్టి ఒక్కొక్క రైతు రూ.33 వేల నుంచి రూ.22 లక్షల వరకు పొందవచ్చు. చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాలలోని ఎర్రచందనం రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడం ద్వారా ఎర్రచందనం సాగును కొనసాగించే అవకాశం ఉంది. ఇది పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కూడా ఈ నిధులు అందడం, పరిశోధనలకు, అవగాహన కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం సాగు చేస్తున్న 198 మంది రైతులకు, ఆంధ్ర యూనివర్సిటీకి కలిపి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బీఏ) రూ.3 కోట్లు విడుదల చేసింది. 'యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ ఫ్రేమ్‌వర్క్' కింద ఈ నిధులు అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఎన్‌బీఏ గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలకు నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల అటవీ శాఖలకు, ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండళ్లకు రూ.48 కోట్లు, తమిళనాడులోని రైతులకు రూ.55 లక్షలు అందించింది. ఈ చర్యలన్నీ జీవవైవిధ్యాన్ని సంరక్షించడంలో భాగంగానే చేపడుతున్నారు. ఈ రూ.3 కోట్ల మొత్తం చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, వైఎస్సార్ కడప జిల్లాల్లోని 48 గ్రామాల్లో ఉన్న 198 మంది రైతులకు అందిస్తారు.ఎర్రచందనం సాగు చేసే రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, జీవవైవిధ్యాన్ని కాపాడాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ నిధుల ద్వారా రైతులు తమ సాగును మరింత మెరుగుపరచుకోవడానికి, అలాగే జీవవైవిధ్య పరిరక్షణ చర్యలు చేపట్టడానికి అవకాశం కలుగుతుంది. 'యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ ఫ్రేమ్‌వర్క్' అంటే, సహజ వనరులను ఉపయోగించుకున్నప్పుడు, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ఆ వనరులను అందించిన వారికి కూడా పంచడం. ఈ పథకం కింద, ఎర్రచందనం సాగు చేసే రైతులకు, దాని వల్ల వచ్చే లాభాల్లో వాటా లభిస్తుంది. ఇది రైతులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా, సహజ వనరుల సంరక్షణలో వారి భాగస్వామ్యాన్ని పెంచుతుంది. ఈ డబ్బుల్ని ఆయా జిల్లాల రైతుల బ్యాంక్ ఖాతాల్లో త్వరలోనే ఈ డబ్బుల్ని జమ చేస్తారని అధికారులు తెలిపారు.



## ఎన్టీఆర్ జిల్లాలో ఆ రెండు నియోజకవర్గాలు విలీనం.. కీలక ప్రతిపాదనలు, ప్రభుత్వం కసరత్తు

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. కొన్ని నియోజకవర్గాలను పొరుగు జిల్లాల్లో విలీనం చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. మార్కాపురం, మదనపల్లెలను కొత్త జిల్లాల కేంద్రాలుగా, పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలపై బుధవారం సమావేశంలో చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నారు. విలీనానికి సంబంధించిన ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న జిల్లాల విభజనలో కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా జిల్లాల నుంచి వచ్చిన రిక్వెస్ట్‌లను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని నియోజకవర్గాలను పొరుగున ఉండే జిల్లాలో విలీనం దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ క్రమంలో సరికొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గన్నవరం, నూజివీడు నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలో, కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రతిపాదనల్ని మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విజయవాడలో భాగంగా ఉన్న పెనమలూరు నియోజకవర్గాన్ని మాత్రం కృష్ణా జిల్లాలోనే కొనసాగించనున్నారు.ఇప్పటికే రెండు కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. మార్కాపురం, మదనపల్లెలను కొత్త జిల్లాల కేంద్రాలుగా చేయాలని నిర్ణయించారు. వీటితో పాటు, పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై మరిన్ని ప్రతిపాదనలు తాజాగా తెరపైకి వచ్చాయి. ఈ ప్రతిపాదనలన్నింటినీ బుధవారం సచివాలయంలో జరిగే మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని రెవెన్యూ డివిజన్లలో మార్పులు, చేర్పులపై కూడా చర్చించి, ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. ఈ సిఫారసులను సీఎం చంద్రబాబు వద్ద మరోసారి చర్చిస్తారు. అనంతరం, 10వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ పునర్వ్యవస్థీకరణతో పరిపాలన మరింత సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం పునరాలోచిస్తోంది. ఒక నియోజకవర్గంలోని మండలాలన్నీ ఒకే రెవెన్యూ డివిజన్‌లో ఉండేలా చూడాలనే అంశంపై పునరాలోచిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున మార్పులు, చేర్పులు చేయాల్సి ఉండటంతో.. అన్నిటినీ పరిశీలించి పరిష్కరించే సమయం కూడా ఇప్పుడు లేదు. జనగణన నేపథ్యంలో డిసెంబరు నెలాఖరులోగా ఈ ప్రక్రియ ముగించాలి. వైకాపా ప్రభుత్వ హయాంలో సమగ్ర కసరత్తు లేకుండానే హడావుడిగా విభజన చేయడంతో సమస్యలు వెంటాడుతున్నాయి. అలాంటి తప్పు మరోసారి చేయకూడదని.. పాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకే శాస్త్రీయంగా విభజన జరగాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎలాగూ ముందుముందు నియోజకవర్గాల పునర్విభజన కూడా జరగనుంది. తర్వాతే వాటికి అనుగుణంగా రెవెన్యూ డివిజన్లను సర్దుబాటు చేయొచ్చని ఆలోచిస్తోంది.



# 25 లక్షల ఓట్ల చోరీ: 'హెచ్-ఫైల్స్' పేరుతో రాహుల్ హైడ్రోజన్ బాంబ్!




న్యూఢిల్లీ : ఎన్నికలలో జరిగిన అవకతవకలు, ఓట్ల చోరీ అంశంపై ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలతో కూడిన పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ 'హెచ్-ఫైల్స్ ' అని పేరు పెట్టింది. బీహార్‌లో తొలి దశ పోలింగ్‌కు కేవలం ఒక రోజు ముందు ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఉద్దేశించి "హైడ్రోజన్ బాంబ్ లోడింగ్" అంటూ పోస్ట్ చేయడం ఉత్కంఠ రేపింది.రాహుల్ గాంధీ ఈ పత్రికా సమావేశంలో ప్రధానంగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. దీనికి సంబంధించి పలు లెక్కలను విడుదల చేశారు.హర్యానాలో మొత్తం ఓటర్లు 2 కోట్లు కాగా, 25 లక్షల ఓట్లు చోరీ జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. అంటే హర్యానాలోని ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు ఫేక్ అని ఆయన వివరించారు. ఈ కారణంగానే కాంగ్రెస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. ఈ 25 లక్షల ఓట్ల చోరీ ఐదు వేర్వేరు కేటగిరీలలో జరిగిందని, 5 లక్షల 21 వేలకు పైగా నకిలీ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.ఒకే పోలింగ్ బూత్‌లో ఒకే మహిళ పేరు 223 సార్లు నమోదైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ మహిళ ఎన్నిసార్లు ఓటు వేశారో ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక యువతి ఫోటోను ఉపయోగించి, వేర్వేరు పేర్లతో (సీమా, సరస్వతి వంటి పేర్లతో) 22 చోట్ల ఓట్లు వేసినట్లు ఆరోపణలు చేశారు. "ఈ బ్రెజిలియన్ మహిళ హర్యానా ఓటర్ల జాబితాలో ఎందుకు ఉంది?" అని ప్రశ్నించారు. ఓటరు జాబితాలో నకిలీ ఫోటోలతో ఉన్న ఓటర్లు 1 లక్షా 24 వేల 177 మంది ఉన్నారని, ఒకే మహిళ తొమ్మిది చోట్ల ఓటు వేసిందని అన్నారు.హర్యానా ఎన్నికల చరిత్రలో మొదటిసారిగా పోస్టల్ బ్యాలెట్, వాస్తవ ఓట్ల ధోరణి విభిన్నంగా ఉందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లను మాత్రమే పరిగణించినట్లయితే కాంగ్రెస్‌కు 76 సీట్లు, బీజేపీకి కేవలం 17 సీట్లు మాత్రమే లభించేవని ఆయన వివరించారు. పోస్టల్ బ్యాలెట్‌లో, ఎగ్జిట్ పోల్స్‌లో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని చూపినా, చివరకు కాంగ్రెస్ 22,779 ఓట్ల తేడాతో ఓడిపోయిందని, మొత్తం మీద లక్షకు పైగా ఓట్ల వ్యత్యాసం ఉందని అన్నారు. ఈ ఓట్ల చోరీకి ఉద్దేశం స్పష్టంగా ఉంది-అది బీజేపీకి సహాయం చేయడమేనని అని రాహుల్ గాంధీ ఆరోపించారు. బూత్‌లో ఏం జరిగిందో బయటపడకుండా ఉండేందుకే సీసీటీవీ ఫుటేజ్‌ను తొలగించారని ఆరోపించారు.'హెచ్-ఫైల్స్' పేరుతో నిర్వహించిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ల చోరీపై గణాంకాలతో పాటు, ముఖ్య ఎన్నికల కమిషనర్ (%జజుజ%) జ్ఞానేష్ కుమార్పై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటర్ల జాబితాలో అక్రమాలపై సీఈసీ దేశ ప్రజలకు బహిరంగంగా అబద్ధం చెప్పారని ఆయన ఆరోపించారు. న్నికల కమిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్ వీడియోను ప్రదర్శిస్తూ రాహుల్ గాంధీ ఈ ఆరోపణలు చేశారు. ఇల్లు లేని వ్యక్తుల కోసం (నిరాశ్రయుల కోసం) ఓటర్ల జాబితాలో 'హౌస్ నంబర్ జీరో (0)' నమోదు చేయబడుతుందని సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో పేర్కొన్నట్లు రాహుల్ గాంధీ గుర్తు చేశారు. హౌస్ నంబర్ జీరోకు సంబంధించి సీఈసీ ఇచ్చిన సమాచారం వాస్తవం కాదని ఆయన ధ్రువీకరించారు.నకిలీ ఓట్ల అంశంలో బీజేపీతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉదహరిస్తూ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. దాల్‌చంద్ అనే వ్యక్తి ఉత్తరప్రదేశ్‌లోనూ ఓటరుగా, హర్యానాలోనూ ఓటరుగా ఉన్నారని రాహుల్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయన కుమారుడు కూడా హర్యానాలోనూ, యూపీలోనూ బీజేపీకి ఓటు వేసే విధంగా రెండు చోట్ల ఓటరుగా ఉన్నారని ఆరోపించారు. బీజేపీతో సంబంధం ఉన్న వేలాది మంది ప్రజలు ఈ విధంగా రెండు రాష్ట్రాలలో లేదా అనేక చోట్ల ఓటర్లుగా ఉన్నారని ఆయన తెలిపారు. మథుర సర్పంచ్ అయిన ప్రహ్లాద్ పేరు కూడా హర్యానా ఓటర్ల జాబితాలో చాలా చోట్ల నమోదైందని ఆయన పేర్కొన్నారు.హర్యానాలో జరిగినట్లు బీహార్ లో కూడా జరుగుతుందని రాహుల్ గాంధీ మండిపడ్డారు. బీహార్‌లో తొలి దశ పోలింగ్‌కు ముందు ఈ అంశాన్ని లేవనెత్తడం ద్వారా, ఆ రాష్ట్ర ఓటర్ల జాబితాలో కూడా భారీగా అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఓటరు జాబితాను తమకు చివరి క్షణంలో మాత్రమే ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. టుంబాల పేర్ల తొలగింపు: రాహుల్ గాంధీ పత్రికా సమావేశ వేదికపైకి బీహార్‌కు చెందిన కొందరు ఓటర్లను తీసుకువచ్చారు. వారి పేర్లు ఓటరు జాబితాల నుంచి తొలగించబడ్డాయని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మొత్తం కుటుంబాల పేర్లు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబడ్డాయని ఆయన వివరించారు. ర్యానా మాదిరిగానే బీహార్‌లో కూడా లక్షలాది మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని రాహుల్ గాంధీ తెలిపారు.

# ఏపీలో ఆ అంతర్జాతీయ విమానాశ్రయమే కాదు ఏవియేషన్ యూనివర్సిటీ కూడా.. సూపర్ న్యూస్!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపైన కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పించిన నేపథ్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్న పరిస్థితి ఉంది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంత్రి కావడంతో ఏపీపైన ప్రధానంగా దృష్టి సారించి, ఏపీలో వైమానిక రంగ ప్రగతికి దోహదం చేస్తున్నారు.ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపైన అధికారులతో మాట్లాడారు. ఇదే సమయంలో కీలక ప్రకటన కూడా చేశారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు కీలక కేంద్రంగా మారుతుందని కింజారపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విమానాశ్రయం పూర్తయితే ఈ ప్రాంతంలోని అభివృద్ధి కార్యక్రమాలకు ఇది ప్రధాన వేదిక అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక సవాల్ గా స్వీకరించాలని పేర్కొన్న ఆయన అన్ని అడ్డంకులను అధిగమించి సమయానికి పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. 2026 సంవత్సరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నట్టుగా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఎంతో మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి అవకాశాలు కలుగుతాయని, ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని పేర్కొన్న ఆయన విశాఖపట్నం కంటే ఇక్కడే ఎక్కువ విమానాలు నడిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు విమానయాన సంస్థలతో చర్చలు జరిగినట్టుగా పేర్కొన్నారు.నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నట్టుగా తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు 91.3 శాతం పూర్తయిందని, ప్రస్తుతం విమానాశ్రయంలో టాక్సీ వే రెండువేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కూడా కసరత్తు జరుగుతోందని, విశాఖలో జరిగే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి చెందిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని మంత్రి ప్రకటన చేశారు.ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్లను అధికారులకు సూచించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే పరిశ్రమలకు, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేస్తామని పేర్కొన్నారు.

# హమ్మయ్య నిరీక్షణ ఫలించింది.. హైదరాబాద్-విజయవాడ హైవే విస్తరణకు గ్రీన్ సిగ్నల్, ఇక తగ్గేదేలే..!



హైదరాబాద్: హైదరాబాద్-విజయవాడ %చీఎ%-65 రహదారిని 4 నుంచి 6 వరుసలకు విస్తరించడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ విస్తరణతో ప్రయాణ సమయం 2 గంటలు తగ్గుతుందని.. ప్రమాదాలు నివారించబడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్- విజయవాడల మధ్య ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, వేగవంతంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం 65వ జాతీయ రహదారి (%చీఎ%-65) విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారిలో 40వ కిలోమీటరు నుంచి 269వ కిలోమీటరు వరకు... మొత్తం 229 కిలోమీటర్ల పొడవున నాలుగు వరుసల నుంచి ఆరు వరుసలకు విస్తరించనున్నారు. ఈ విస్తరణకు అవసరమైన భూమిని సేకరించడం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారులను నియమిస్తూ కేంద్ర రహదారి, రవాణా శాఖ మంగళవారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది.తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలో 9 గ్రామాల్లో భూసేకరణ చేపట్టే బాధ్యతలను అక్కడి ఆర్డీవోలకు అప్పగించారు. అదేవిధంగా.. నల్గొండ జిల్లాలోని చిట్యాలలో 5, నార్కెట్‌పల్లిలో 5, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2, కేతేపల్లిలో 4 గ్రామాల్లో భూసేకరణ జరగనుంది. సూర్యాపేట జిల్లా పరిధిలో.. సూర్యాపేట మండలంలో 4, చివ్వెంలలో 6, కోదాడ మండలంలో 4, మునగాల మండలంలో 5 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను కూడా ఆర్డీవోలకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలంలో 4, కంచికచర్లలో 4, జగ్గయ్యపేటలో 7, పెనుగంచిప్రోలులో 3, ఇబ్రహీంపట్నంలో 12, విజయవాడ రూరల్‌లో 1, విజయవాడ వెస్ట్‌లో 2, విజయవాడ నార్త్ పరిధిలోని ఒక గ్రామంలో భూసేకరణ చేపట్టే బాధ్యతలను అక్కడి జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు. ఈ భూసేకరణ ప్రక్రియ వేగవంతమైతే, త్వరలోనే రహదారి విస్తరణ పనులు మొదలయ్యే అవకాశం ఉంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అత్యంత ముఖ్యమైన ఈ రహదారిపై నిత్యం రద్దీ కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతూ రక్తసిక్తమవుతోంది. ముఖ్యంగా ఎల్‌బీనగర్ నుంచి అవుటర్ రింగ్‌రోడ్ వరకు స్థానిక ట్రాఫిక్ కూడా హైవేపైకి వచ్చి రద్దీని పెంచుతోంది. ఈ నేపథ్యంలో.. విస్తరణలో భాగంగా అధికారులు ఇప్పటికే 17 బ్లాక్‌స్పాట్‌లను (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు) గుర్తించారు. రూ. 325 కోట్ల వ్యయంతో ఈ బ్లాక్‌స్పాట్‌ల వద్ద ప్రత్యేకంగా అండర్‌పాస్‌లు, వెహిక్యులర్ అండర్‌పాస్‌లు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు, సర్వీసు రోడ్లు నిర్మించేందుకు పనులు చేపట్టారు. చౌటుప్పల్, చిట్యాల వంటి ప్రాంతాల్లో బ్లాక్‌స్పాట్‌లను సరిచేయడానికి జంక్షన్ల మెరుగుదల, లేన్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి.భవిష్యత్తు రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఈ రహదారిని పూర్తిగా హై సెక్యూరిటీ స్మార్ట్ రోడ్డుగా తీర్చిదిద్దేందుకు రూ. 10,391.53 కోట్ల భారీ వ్యయంతో విస్తరణ చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టులో రామపురం క్రాస్ వంటి ప్రమాదకర జంక్షన్ల వద్ద అండర్‌పాస్‌లు, పాలేరు వాగుపై కొత్త వంతెన నిర్మాణాలు, అలాగే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8 వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఈ నూతన నిర్మాణాలు పూర్తయితే.. విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య ప్రయాణ సమయం 2 గంటల మేర తగ్గుతుందని అంచనా. కేంద్ర రహదారి, రవాణా శాఖ నోటిఫికేషన్ మేరకు తెలంగాణ, ఏపీల్లోని పలు మండలాల పరిధిలో భూసేకరణ పనులు వేగవంతం కానున్నాయి.

# రూ.16 కోట్లు కొట్టేసేందుకు మాస్టర్ ప్లాన్.. భర్తను కిడ్నాప్ చేయించిన మొదటి భార్య



హైదరాబాద్: అంబర్‌పేట, డీడీ నగర్ కాలనీలో కలకలం సృష్టించిన కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. భార్య నుంచి విడిపోయి రెండో వివాహం చేసుకున్న వ్యక్తిని, ఆస్తి కోసం మొదటి భార్య కిడ్నాప్ చేయించింది. అతడు బంజారాహిల్స్‌లో రూ.16 కోట్ల విలువైన స్థలాన్ని అమ్మిన విషయం మొదటి భార్యకు తెలిసింది. ఆ డబ్బు కొట్టేయడానికి ఆమె పథకం పన్నింది. కిడ్నాప్ కోసం కోటిన్నర సుపారీ ఇచ్చింది. పోలీసులు రంగంలోకి దిగి, నిందితురాలైన మొదటి భార్యతో పాటు ఆమెకు సహకరించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వయసు 51 సంవత్సరాలు. స్వస్థలం కరీంనగర్. కొన్నాళ్ల పాటు అమెరికాలో ఉన్నాడు. అయితే కొన్ని సంవత్సరాల క్రితమే భార్య నుంచి విడిపోయి మరో వివాహం చేసుకున్నాడు. ఈక్రమంలో అతడికి బంజారహిల్స్‌లో సుమారు 16 కోట్ల రూపాయల విలువ చేసే స్థలం ఉంది. దాన్ని అమ్మాడు. ఈ విషయం కాస్త మొదటి భార్యకు తెలిసింది. ఎలాగైనా సరే.. ఆ మొత్తం కొట్టేయాలని భావించిన మొదటి భార్య ఏకంగా భర్తను కిడ్నాప్ చేసి హత్య చేయించేందుకు గాను ఏకంగా కోటిన్నర రూపాయలు సుపారీ ఇచ్చింది. అయితే కిడ్నాప్ జరిగిన వెంటనే పోలీసులకు తెలియడంతో వారు రంగప్రవేశం చేసి దర్యాప్తు ప్రారంభించగా మొదటి భార్య చేసిన ఘనకార్యం వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు.. హైదరాబాద్ డీడీనగర్ కాలనీలో గత నెల అనగా అక్టోబర్ 29న కరీంనగర్‌కు చెందిన శ్యామ్(51) అనే వ్యక్తి కిడ్నాప్ జరిగింది. దీంతో రంగలోకి దిగిన అంబర్‌పేట పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఈ కేసును ఛేధించారు. మంగళవారం నాడు అంబర్‌పేట పోలీసు అధికారులు కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శ్యామ్ స్వస్థలం కరీంనగర్. అయితే అతడు కొన్నాళ్ల పాటు అమెరికాలో ఉండి తిరిగి ఇండియా వచ్చాడు. అతడికి ముందుగా మాధవిలత అనే మహిళతో వివాహం అయ్యింది. కానీ మనస్పర్థల కారణంగా వారు విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం మాధవిలత పిల్లలతో కలిసి బండ్లగూడ సన్‌సిటీలో నివాసం ఉంటుంది. మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత శ్యామ్.. అలీగా తన పేరు మార్చుకుని.. ఫాతిమా అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. ఈక్రమంలో కొన్ని రోజుల క్రితం శ్యామ్.. బంజారాహిల్స్‌లో ఉన్న 600 చదరపు గజాల స్థలాన్ని రూ.16కోట్లకు విక్రయించాడు. ఈ విషయం కాస్త మొదటి భార్య మాధవిలతకు తెలిసింది. ఎలాగైనా సరే.. ఆ మొత్తం కొట్టేయాలని భావించిన మాధవిలత.. భర్తను హత్య చేయించాలని భావించింది. ఇందుకోసం రాంనగర్‌లో నివాసం ఉంటున్న కట్ట దుర్గాప్రసాద్ అలియాస్ సాయి అనే వ్యక్తితో రూ.1.50 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది.దీనిలో భాగంగా ముందుగా శ్యామ్‌ను కిడ్నాప్ చేశారు. అయితే అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే రంగంలోకి దిగారు. డీడీకాలనీలో ఉన్న సీసీటీవీ కెమరాల సాయంతో.. శ్యామ్‌ను కిడ్నాప్ చేసిన కారు నంబర్, యజమానిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆ వ్యక్తి తాను ఆ వాహనాన్ని అద్దెకు ఇచ్చినట్లు పోలీసులకు తెలిపాడు. శ్యామ్‌ను కిడ్నాప్ చేసిన వాళ్లు.. అతడిని ముందుగా తీసుకువచ్చిన కారును చర్లపల్లి వద్ద వదిలేసి.. మరో కారులో బాధితుడిని విజయవాడ నగరశివారు ఇబ్రహీంపట్నంకు తీసుకెళ్లారు. కిడ్నాప్ చేశాక అతడిని మాధవిలత నివాసానికి తీసుకొచ్చి అప్పగించాలనేది ఒప్పందం.ఈలోపే ఈ కిడ్నాప్ కేసులో.. పోలీసులు మాధవిలతను విచారించేందుకు గాను ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కిడ్నాప్ చేసిన శ్యామ్‌ను ఎక్కడకు తీసుకెళ్లాలనేది కిడ్నాపర్లకు తెలియక ఎక్కడెక్కడో తిపారు. చివరకు ఈ కేసులో నిందితురాలైన శ్యామ్ మొదటి భార్య మాధవిలతతో పాటు సాయి, దుర్గావినయ్‌లతో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉండగా వారి కోసం గాలిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఏపీ టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఇంటి వివాదం.. పోలీస్ స్టేషన్‌కు చేరిన మామా అల్లుళ్ల పంచాయితీ



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఏపీకి చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే కేఈ ప్రభాకర్, తన అల్లుడు అభిషేక్ గౌడ్‌తో ఇంటి పంచాయతీ నడుస్తోంది. తన ఇంటిని అల్లుడి ధార్మిక సంస్థ కబ్జా చేసే ప్రయత్నం చేసిందని ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అల్లుడి సంస్థ ఇంటి పునరుద్ధరణకు ఖర్చు చేసిన రూ.2 కోట్లు తిరిగి చెల్లించాలని కోరడంతో వివాదం మొదలైంది. దీనిపై పోలీసులు క్లారిటీ ఇచ్చారు.హైదరాబాద్‌లో ఏపీకి చెందిన టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యేకు అల్లుడితో ఇంటి పంచాయతీ నడుస్తోంది. కర్నూలు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే కేఈ ప్రభాకర్ , ఆయన అల్లుడి మధ్య వివాదం రేగింది. తన ఇంటిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారంటూ ఆయన హైదరాబాద్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. మాజీ ఎమ్మెల్యే కేఈ ప్రభాకర్‌కు హైదరాబాద్ మణికొండ పంచవటి కాలనీలో ఇల్లు ఉంది. ప్రభాకర్ 14 ఏళ్ల క్రితం తన కుమార్తెను.. పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ కుమారుడు అభిషేక్ గౌడ్‌కు ఇచ్చి వివాహం చేశారు. అయితే పంచవటి కాలనీలోని ప్రభాకర్ ఇంట్లో కూతురు, అల్లుడు నివాసం ఉన్నారు. అయితే గతేడాది భార్యాభర్తలు మరో చోట ఉంటున్నారు. ఈ క్రమంలో ప్రభాకర్ అల్లుడు అభిషేక్ గౌడ్ కృష్ణ ధర్మ పరిషత్ పేరుతో ఒక ధార్మిక సంస్థను ఏర్పాటు చేశారు. అభిషేక్ గౌడ్ గతేడాది జనవరిలో పంచవటి కాలనీలోని మామ ప్రభాకర్ ఇంటిని లీజుకు తీసుకున్నారు. ఆ ఇంటిని కంగా రూ.2 కోట్లతో పునరుద్ధరించి తన కృష్ణ ధర్మ పరిషత్ ధార్మిక సంస్థ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆరు నెలల క్రితం కేఈ ప్రభాకర్ తన ఇంటికి వచ్చారు.. తాను ఇకపై ఈ ఇంట్లోనే ఉంటానని చెప్పాడు. రెండు నలల సమయం ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని సంస్థ ప్రతినిధులకు చెప్పారు. దీంతో ధార్మిక పరిషత్ కార్యాలయాన్ని అక్కడి నుంచి మార్చేసి.. మరో చోట ఏర్పాటు చేసుకున్నారు. అంతటితో ఈ వివాదం ముగిసిందని భావించారు.అయితే ఇటీవల ధార్మిక సంస్థ ప్రతినిధులు కేఈ ప్రభాకర్‌ను కలిసి.. పంచవటి కాలనీలోని ఇంటిని తిరిగి తమకు కార్యాలయం కోసం అప్పగించాలని కోరారు. కేఈ ప్రభాకర్ తాను ఈ ఇంట్లోనే ఉంటానని.. ఖాళీ చేయనని తేల్చి చెప్పారు. అయితే తాము ధార్మిక సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసే సమయంలో.. ఆ ఇంటి పునరుద్ధరణ కోసం రూ.2కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆ డబ్బుల్ని తిరిగి చెల్లించాలని కోరగా.. అప్పటి నుంచి వివాదం మొదలైంది. కేఈ ప్రభాకర్, ధార్మిక సంస్థ మధ్య గొడవ మొదలైంది. ఇంతలో గత నెల 24న ప్రభాకర్ ఇంట్లో లేని సమయంలో ధార్మిక సంస్థ ప్రతినిధులు రాము యాదవ్ వెళ్లి ఆ ఇంటికి తాళం వేశారు. ఆ మరుసటి రోజే (అక్టోబర్ 25) ప్రభాకర్ ఇంటికి వచ్చారు. అయితే అదే సమయంలో ధార్మిక సంస్థకు చెందిన రాము యాదవ్, చింటులు రావడంతో కేఈ ప్రభాకర్‌తో వాగ్వాదం జరిగింది. ఆ వెంటనే కేఈ ప్రభాకర్ రాయదుర్గం పోలీసుల్ని ఆశ్రయించారు. తనను, తన సెక్యూరిటీ బెదిరించారంటూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అయితే కేఈ ప్రభాకర్ తమను గన్‌తో బెదిరించారని రాము యాదవ్, చింటూలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాము యాదవ్ ఫిర్యాదు స్వీకరించామని విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. అయితే ఈ గొడవ సమయంలో ఎలాంటి కాల్పులు జరగలేదని డీజీపీ కూడా క్లారిటీ ఇచ్చారు.

# Can RJD's Divya Gautam Challenge BJP's Stronghold In Digha? A Look At Bihar's Key Urban Contest



The Digha Assembly constituency in Patna is witnessing a fierce multi-cornered contest in the 2025 Bihar Assembly elections. This urban seat, dominated by upper-caste and middle-class voters, is crucial for the Bharatiya Janata Party (BJP) to maintain its influence in the state capital. In the 2020 Assembly elections, Sanjiv Chaurasia of BJP emerged victorious with 97,318 votes, securing 57.09% of the total. He defeated CPI(ML)(L)'s Shashi Yadav, who garnered 51,084 votes or 29.97%. Despite this decisive win, voter turnout was low at 36.99%, highlighting urban voter apathy.Dr. Sanjiv Chaurasia is once again representing BJP. Known for his clean image and active role in civic projects, he aims to leverage his development record and strong party network. Meanwhile, RJD has introduced Divya Gautam, a young activist focusing on youth empowerment and education reform to attract first-time voters.The Janata Dal (United) and Congress have yet to announce their candidates. However, JDU might field Rajeev Ranjan Prasad closer to the nomination deadline. Other contenders include Ritesh Ranjan Singh from JSP, Prabhakar Singh from BSP, and Pranjal Singh from The Plurals Party.Digha's electorate comprises upper castes like Bhumihar and Brahmin, OBCs such as Yadavs and Kurmis, Scheduled Castes, and a small Muslim minority. With nearly 70–80% urban voters, issues like infrastructure and employment take precedence over traditional caste dynamics.The BJP benefits from upper-caste consolidation while RJD and CPI(ML)(L) focus on mobilizing OBCs, SCs, and youth segments. CPI(ML)(L) holds sway in working-class areas through local issue-based campaigns.The election narrative in Digha centres around urban development and job creation. Voters express concerns over poor drainage systems, traffic congestion, road damage, water supply issues, and waterlogging.Youth unemployment is another pressing issue with demands for vocational training centres and skill development programs to boost local job opportunities. Law enforcement concerns like women's safety and pollution management are also prevalent topics among residents.Digha differs from neighbouring Bankipur despite both being Patna constituencies with strong BJP presence. Bankipur is historic with traditional Kayastha voters while Digha is a newly urbanized area blending high-rise apartments with semi-rural pockets.In 2020 elections both seats saw low voter turnout below 37%, yet BJP's Nitin Nabin in Bankipur along with Sanjiv Chaurasia in Digha secured clear victories. The challenge now lies in maintaining momentum amid growing dissatisfaction over civic neglect.Sanjiv Chaurasia enjoys a positive reputation for accessibility according to reports from MyNeta India Today Deccan Herald but youth-driven campaigns by RJD CPI(ML)(L) add competition energy to race.Urban issues overshadow caste politics making Digha's election a test of governance credibility versus generational change. While BJP leads shifts among young first-time voters could affect margins setting future urban contest tone Bihar.

# Can Prashant Kishor Be a Game-Changer in Bihar? Amit Shah Responds



Ahead the Bihar Assembly elections Union Home Minister Amit Shah emphasised the importance of taking all political parties seriously, including Prashant Kishor's newly formed Jan Suraaj Party. Despite this, he expressed confidence that the National Democratic Alliance (NDA) would achieve a decisive victory in the state.In an interview with India Today TV, Shah stated, "Every party and every person should be taken seriously during elections. There are 1,550 parties in India. A new party has been formed, which is the Jan Suraaj Party. And out of 151 parties, 22 parties are contesting the elections in Bihar. I want to say that over 160 seats will go to the NDA and the remaining seats will be divided among 22 other parties."Shah confidently predicted a "clear and comfortable victory" for the NDA as Bihar approaches its first phase of polling on November 6. He assured that the alliance is well-positioned to win more than 160 seats in the state. When asked about both BJP and JD(U)'s performance, he affirmed that their strike rates would be equal. Reflecting on his campaign efforts, Shah mentioned his frequent visits to Bihar over recent months. He highlighted his interactions with local people, party representatives, and workers as evidence of strong support for BJP and NDA. He believes this support will translate into a significant victory for them.Discussing employment opportunities, Shah outlined plans for creating jobs through government initiatives, private sector involvement, and self-employment schemes. He noted that infrastructure development under Modi's leadership has laid a strong foundation for industrial growth in Bihar.Shah highlighted Bihar's progress in various sectors: "Bihar now ranks first in ethanol production... The fertiliser plant in Barauni has started operations... Nine industrial estates have been developed." These developments aim to boost employment and economic growth. Addressing criticism from the Opposition regarding BJP's portrayal of "Jungle Raj," Shah criticised Rashtriya Janata Dal (RJD). He questioned Tejashwi Yadav's leadership within RJD while asserting that Lalu Prasad Yadav remains influential as party chief.Shah warned against RJD's return to power: "If they come to power, Jungle Raj will return." He claimed that Bihar has been free from such chaos due to RJD not being in power for two decades.Looking ahead, Shah mentioned plans for promoting cottage industries and agriculture-linked enterprises through cooperatives. A detailed plan will be prepared after forming a new government to determine employment opportunities from industries and necessary government jobs.The second phase of polling is scheduled for November 11 with results expected on November 14. As anticipation builds around these elections, all eyes remain on how NDA performs amidst challenges posed by emerging parties like Jan Suraaj.

# Navi Mumbai Airport Naming Row: High Court Dismisses PIL, Fadnavis Confirms D.B. Patil Name



The Bombay High Court has declined to entertain a Public Interest Litigation (PIL) seeking a directive to rename the Navi Mumbai International Airport after the late Loknete Dinkar Balu (D.B.) Patil. A division bench comprising Chief Justice Shree Chandrashekhar and Justice Gautam Ankhad ruled that naming or renaming public projects lies entirely within the administrative domain of the government, and the court cannot intervene or issue directions in such matters.The PIL, filed by the Prakashjhot Samajik Sanstha, aimed to expedite the Maharashtra government's proposal to name the airport in honor of D.B. Patil - a leader known for his pivotal role in Navi Mumbai's development and advocacy for project-affected residents. The petitioner argued that the delay in renaming could lead to public unrest.However, the court clarified that the Ministry of Civil Aviation is the competent authority for approving such decisions. It further observed that a proposal by the state government merely expresses intent and does not create an enforceable obligation. The bench noted that the petitioner failed to demonstrate any legal right that would compel the authorities to act upon the proposal.Meanwhile, Maharashtra Chief Minister Devendra Fadnavis has confirmed that the airport will be officially named "Loknete D.B. Patil Navi Mumbai International Airport," acknowledging the widespread public sentiment and Patil's legacy in the region. The central government is currently reviewing its policy on naming major infrastructure projects, with final approval expected shortly.The naming issue has been politically sensitive, drawing strong emotions and protests from local groups demanding timely action. While the High Court has refrained from issuing any legal directive, administrative and political processes to honor D.B. Patil's contributions through the airport's naming are actively underway.

# Zohran Mamdani's Historic NYC Victory Redefines Urban Politics, Sets Stage for Clash with Trump?

Mamdani's triumph is in many ways a textbook case of insurgent politics rising at exactly the right moment. A 34-year-old self-described democratic socialist, the Queens-based state assembly member emerged from relative obscurity and built momentum by tapping into two overlapping currents: economic frustration and identity politics.First, his agenda hit a strong chord with voters facing cost-of-living pressures in New York. His campaign promises-tax the millionaires to fund expanded social programmes, freeze rents on rent-stabilised units, make buses free, universal childcare-spoke directly to the city's affordability crisis. As noted in polling and commentary, Mamdani's campaign "married economic justice with moral clarity" and offered a rare progressive blueprint in US urban politics.Second, his identity and narrative mattered. As a Muslim of Indian origin born in Uganda, he stood as a symbol of change in a city whose diversity is both its asset and its challenge. Observers have pointed out that his decision to own his identity-rather than shy away from it-became an asset, particularly in a moment when right-wing populism and anti-immigrant rhetoric were ascendant.Third, he navigated the mechanics of New York politics effectively: ranked-choice voting, grassroots organising, small-dollar donations, and a clever message of hope and affiliation ("In this moment of darkness, New York will be the light"). By contrast, his opponent, the establishment figure Andrew Cuomo, carried baggage, including legacy scandals, and was portrayed as the candidate of the billionaire class.Finally, the backdrop of national politics likely helped. In the era of Trump-style nationalism and anti-immigrant sentiment, Mamdani offered a counternarrative: a progressive, immigrant-rooted, inclusive vision of the city. Public commentary suggests that his campaign "answers" the moment of Trump-era politics with an alternative.The clash between Mamdani and Trump is not merely personal; it's symbolic. At one pole is Trump's nationalism, anti-immigrant rhetoric, his threats to use federal funding as leverage against cities whose leadership he opposes. At the other pole is Mamdani's immigrant background, his progressive agenda, his promise to "stand up for all New Yorkers including immigrants."Trump inserted himself into the mayoral contest-endorsing Cuomo, warning that if Mamdani won the city might lose federal funds. Thus, Mamdani's win isn't just a local story- it becomes a test of the broader fault lines in American politics: centre-left urbanism vs. right-wing populism; global-city liberalism vs. nationalist retrenchment. Commentary in The Washington Post framed it as "Mamdani's global city clashes with Trump's nationalist project."Coalition governance. While he surged by energising younger, more progressive, immigrant and working-class voters, some commentary highlighted gaps in his coalition: among Black voters, among women voters, even among Hispanic voters his support was weaker in some polls. Governing will require reaching beyond his base and managing competing interests in the city's complex mosaic.Budgetary and policy realism. His promised policies-free buses, universal childcare, large affordable-housing targets, higher taxes on the wealthy-will test the limits of municipal budgets and state/federal cooperation. Some critics are already pushing back: for example, an editorial criticized his free-bus plan as naïve and potentially costly. That pressure will be real.Federal stage and funding risks. Here we come to the heart of the Trump dimension: if Trump pursues the threat to cut federal funds to a city governed by an ideological opponent, Mamdani will face constrained resources. According to Reuters coverage, New York receives approximately $7.4 billion a year in federal support-or about 6.4 % of its budget. A reduction would force hard trade-offs.External hostility & identity dynamics. The post-primary surge in Islamophobic and anti-immigrant posts pointed to a hostile environment. Managing and combating bigotry while trying to govern effectively will be part of the job.Internal party tensions and public expectations. Some Democrats themselves are cautious about his brand of politics- wondering whether his win signals the future of the party or a one-off. He will need to show that his movement can govern, not just protest.This is the litmus test. On one side, Trump's threats to withhold federal support if Mamdani won were explicit. He described that "it would be highly unlikely" the city would receive more than the "very minimum as required." On the other side, practical considerations may constrain total federal-funding cuts: cities rely on federal programs, public-safety grants, infrastructure funds; wholesale withholding could provoke legal, political and economic blowback.But the risk is clear: even a partial withholding or delay in funds would limit the leeway Mamdani will have in implementing his agenda. Given his ambitious policy proposals, he may find himself constrained and forced to make trade-offs earlier than expected. If Trump uses federal funding as leverage, Mamdani's claim that "the city that gave rise to him [Trump] can defeat him" will be tested in harsh fiscal reality.Zohran Mamdani's victory is historic- on multiple fronts. It shows how a progressive, immigrant-rooted candidate in the world's largest city can harness grassroots momentum and challenge both local establishment power and national populist currents. But history is in the past; governance is now. Whether Mamdani can turn bold ideas into effective policy, navigate fiscal constraints, build broad coalitions, and withstand federal pressure (perhaps from Trump) will determine whether this win becomes a lasting shift or a partial flashpoint.In many ways, his ascendancy signals a new phase in American urban

# UP Train Accident: 6 Killed As Train Hits Pilgrims Crossing Railway Track In Mirzapur




At least six people lost their lives in a tragic train accident at Chunar Railway Station in Mirzapur, Uttar Pradesh, on Wednesday morning. The victims, who had arrived for the Kartik Purnima bath, were struck by the Kalka-Howrah Express after disembarking on the wrong side of the platform, Hindustan Times reported. According to a statement from Indian Railways, "Train no 13309 (Chopan - Prayagraj Express) arrived at Chunar Station Platform 4 (in Uttar Pradesh). Some passengers got down on the wrong side and were trespassing from the main line while Foot Over Bridge is available. Train no 12311 (Netaji Express) was through from main line. As reported, 3-4 passengers were run over by Train no 12311 (Netaji Express) at Chunar Main," the statement read, as quoted by ANI.Police personnel were deployed to the site immediately, and relief and rescue operations were launched. The railway administration has initiated an investigation into the incident.Chief Minister Yogi Adityanath expressed condolences to the families of the deceased and directed senior officials to oversee the rescue efforts. He also instructed SDRF and NDRF teams to assist and ensure that the injured receive timely medical care.The Mirzapur tragedy comes just a day after a deadly train collision near Bilaspur railway station in Chhattisgarh, where a passenger train rammed into a stationary goods train. At least 11 have been killed in the incident and left 20 others injured.The Bilaspur crash occurred around 4 p.m. on Tuesday when the MEMU (Mainline Electric Multiple Unit) train travelling from Gevra to Bilaspur overshot a red signal and collided with the freight train.

# 'H Files': Rahul Gandhi Claims 25 Lakh Bogus Votes in Haryana, Demands Probe




Rahul Gandhi, a prominent Congress leader, recently criticised the Bharatiya Janata Party (BJP) for allegedly manipulating the Haryana assembly election results. In a press conference, he accused them of stealing 25 lakh votes, including 5.21 lakh duplicate voters, 93,174 invalid voters, and 19.26 lakh bulk voters. He claimed that one in eight voters on the electoral list was fake."We have the word 'H' Files and this is about how an entire state has been stolen," Rahul stated. He suggested that this issue wasn't isolated to individual constituencies but was happening at both state and national levels. According to him, complaints from Haryana candidates indicated something was amiss as their predictions were completely off.Rahul Gandhi further accused the Election Commission and BJP of conspiring to turn Congress's expected landslide victory into a defeat. "I want the young people, GenZ of India to understand this clearly because this is about your future," he said. He emphasised that his claims were backed by solid evidence.He expressed confidence that a plan was executed to alter the election outcome against Congress's favour. Rahul mentioned that exit polls had predicted a Congress win in Haryana, which did not materialise due to alleged tampering.During the press conference, Rahul Gandhi highlighted an unusual incident involving a woman who voted multiple times under different names. This woman, identified as a Brazilian model, reportedly cast her vote 22 times at 10 different polling booths using various aliases like Seema, Sweety, Saraswati, Rashmi, and Vilma."Who is this lady? What is her name? Where does she come from?" Rahul questioned while revealing these details. The revelation raised concerns about voter fraud and manipulation during the elections.The Congress leader also mentioned past experiences in states like Madhya Pradesh, Chhattisgarh, and Maharashtra where similar issues were suspected. However, they chose to focus on Haryana for detailed investigation due to numerous complaints received from their candidates there.







# గుండెపోటుతో బామ్మ మృతి: స్టార్ క్రికెటర్ క్లారిటీ!



: మహిళా క్రికెట్ ప్రపంచ కప్‌లో భారత్ చారిత్రక విజయం సాధించిన తర్వాత భారత ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ తన బామ్మ(నాయనమ్మ) మరణం గురించి వస్తున్న పుకార్లపై స్పందించారు. గుండెపోటు కారణంగా ఆమె బామ్మ మరణించారని వస్తున్న వార్తలను ఆమె ఖండించారు. తన బామ్మ సురక్షితంగా, క్షేమంగా ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత అమన్‌జోత్ కౌర్ ఈ వదంతులు అవాస్తవమని తెలియజేస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ప్రకటనను పంచుకున్నారు.అమన్‌జోత్ కౌర్ ప్రపంచ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ (101 పరుగులు) కీలక క్యాచ్‌ను అందుకొని మ్యాచ్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్యాచ్‌ను 'మ్యాచ్ విన్నింగ్ క్యాచ్'గా క్రికెట్ పండితులు అభివర్ణించారు. భారత జట్టు విజయం తర్వాత అమన్‌జోత్ తండ్రి భూపిందర్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో అమన్‌జోత్ బామ్మ భగవంతికి గుండెపోటు వచ్చిందని.. అయితే ఆమె ప్రపంచ కప్‌పై దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు ఆమెకు చెప్పలేదని తెలిపారు. భూపిందర్ సింగ్ మాట్లాడుతూ.. మొహాలీలోని తమ ఇంటి దగ్గర వీధిలో, పార్కులో అమన్‌జోత్ క్రికెట్ ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి తన తల్లి భగవంతియే ఆమెకు అండగా ఉన్నారని, తాను షాపులో ఉన్నప్పుడు బయట కూర్చొని ఆమె ఆడటం చూసేవారని చెప్పారు. ఈ వ్యాఖ్యల కారణంగా.. అమన్‌జోత్ బామ్మ మరణించారనే తప్పుడు వార్తలు ఆన్‌లైన్‌లో వ్యాపించాయి.దీనిపై స్పందించిన అమన్‌జోత్ కౌర్.. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఇలా రాశారు. "నా బామ్మ క్షేమంగా ఉన్నారు, ఆరోగ్యంగా ఉన్నారు అని తెలియజేయాలనుకుంటున్నాను. దయచేసి ఆన్‌లైన్‌లో వ్యాపిస్తున్న ఏ తప్పుడు సమాచారాన్ని నమ్మకండి లేదా ప్రచారం చేయకండి. నన్ను పరామర్శించిన, నాపై ప్రేమ చూపిన అందరికీ ధన్యవాదాలు. నా 90ల నాటి చిన్నారి (బామ్మ) పూర్తిగా ఆరోగ్యంగా ఉంది." అని పేర్కొన్నారు.

# నా ఫేవరేట్ తెలుగు హీరో అతనే: శ్రీ చరణి



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో సత్తా చాటిన టీమిండియా యువ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణి తన ఫేవరేట్ హీరో ప్రభాస్ అని తెలిపింది. తనకు సినిమాలు అంటే చాలా ఇష్టమని, కానీ ఈ మధ్య ఎక్కువగా చూడటం లేదని చెప్పింది. గతంలో ప్రభాస్ మూవీ ఏది వచ్చినా వెంటనే చూసేదాన్ని అని గుర్తు చేసుకుంది. మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి.. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ఫైనల్‌తో సహా సెమీఫైనల్లో శ్రీ చరణి కట్టడిగా బౌలింగ్ చేసింది.ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచకప్ ఆడిన తొలి క్రికెటర్ గుర్తింపు పొందిన శ్రీచరణి.. పటిష్టమైన ఆస్ట్రేలియాపై లీగ్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్‌పై ఆమె 5 వికెట్లు పడగొట్టింది. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ.. భారత జట్టులో శ్రీ చరణి ప్రమాదకరమైన బౌలర్ అని కొనియాడింది.ఈ టోర్నీకి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన ఇష్టాల గురించి శ్రీ చరణి చెప్పుకొచ్చింది. తాను మంచి ఫుడ్ లవర్‌నని, స్వీట్లు తప్ప మిగిలిన అన్నింటిని ఇష్టంగా తింటానని తెలిపింది. ' నేను మంచి భోజన ప్రియురాలిని. స్వీట్లు తప్ప మిగిలిన అన్నింటినీ కడుపు నిండా తింటాను. అమ్మ చేతి వంట అంటే నాకు చాలా ఇష్టం. క్రికెట్ టోర్నీల కారణంగా ఈ మధ్య ఇంటి భోజనానికి దూరమయ్యా. నేను బాగా ఆడకపోతే.. తినకపోవడం వల్లే అనుకొని మా అమ్మ ప్రత్యేకంగా వండి పెడుతుంది. బిజీ షెడ్యూల్ కారణంగా ఈ మధ్య ఎక్కువ సినిమాలు చూడడం లేదు కానీ ఒకప్పుడు ప్రభాస్ మూవీ ఏది వచ్చినా వదిలేదాన్ని కాదు. ప్రభాష్ అంటే నాకు చాలా ఇష్టం.మైదానంలో నేను అస్సలు ఒత్తిడికి గురికాను. ఒక బంతి బాగా వేయకపోతే మరుసటి బంతి మెరుగ్గా వేసేందుకు ప్రయత్నిస్తా. నేను ఎదుటి వాళ్లు చెప్పేది శ్రద్ధగా వింటాను. వాళ్లు ఏ ధోరణిలో చెప్పినా నా మేలు కోరే చెబుతున్నారు కదా? అని ఆ విషయాలను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తా. అదే నా బలం.'అని శ్రీచరణి చెప్పుకొచ్చింది.

# ఫ్లాప్ సెంటిమెంట్... రవితేజ ఫ్యాన్స్ ఆందోళన



మాస్ మహారాజా రవితేజ కెరీర్ పరంగా మరోసారి ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. 2023లో హీరోగా రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు సినిమాలతో వచ్చిన రవితేజ 2024లో ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాలతో వచ్చాడు. ఇక ఈ ఏడాది ఇటీవలే మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ ఏడాదిలోనూ రెండు సినిమాలను విడుదల చేయాలి అనుకున్న రవితేజకు బ్రేక్ పడింది. ఆయన మాస్ జాతర, అంతకు ముందు వచ్చిన నాలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచాయి. అభిమానులను సైతం మినిమం మెప్పించలేక పోయాయి. దాంతో రవితేజ తదుపరి సినిమా విషయంలో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న రవితేజ కొత్త సినిమా %=% 76 షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఏడాది సంక్రాంతికే సినిమా వస్తుందని కూడా అంటున్నారు.రవితేజ RT 76 సినిమాలో హీరోయిన్‌గా ఆషికా రంగనాథ్ నటిస్తున్న విషయం తెల్సిందే. రవితేజ మార్క్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను దర్శకుడు కిషోర్ తిరుమల ప్లాన్ చేస్తున్నాడని, అందుకు తగ్గట్లుగానే స్క్రీన్‌ప్లే ఉంటుందని, కథ కూడా మాస్ ఆడియన్స్‌కు మెప్పించే విధంగా ఉంటుందని యూనిట్ సభ్యులు అంటున్నారు. మాస్ ఆడియన్స్‌ను మెప్పించాలి అంటే సినిమాలో కచ్చితంగా ఐటెం సాంగ్ ఉండాల్సిందే. అందుకే ఈ సినిమాలో ఒక ఐటెం సాంగ్‌ను ప్లాన్ చేశారు. ఆ ఐటెం సాంగ్‌లో డింపుల్ హయతి కనిపించబోతుంది. ఐటెం సాంగ్‌కు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. ఆ విషయాన్ని స్వయంగా హీరోయిన్ డింపుల్ హయతి సోషల్ మీడియా ద్వారా ఒక ఫోటోను షేర్ చేయడం ద్వారా చెప్పకనే చెప్పింది. రవితేజ మరోసారి ఈమెతో కలిసి స్టెప్స్ వేయడంను ఫ్యాన్స్ జీర్ణించుకోవడం లేదు.రవితేజ హీరోగా వచ్చిన ఖిలాడి సినిమాలో డింపుల్ హయతి హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమా ఫలితం ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలోని డింపుల్ హయతి యొక్క పాత్ర విషయంలోనూ విమర్శలు వచ్చాయి. అందుకే ఖిలాడి సినిమాలో డింపుల్ హయతిని కాకుండా మరో హీరోయిన్‌ను నటింపజేసి ఉంటే బాగుండేది అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో డింపుల్ హయతిని ట్రోల్ చేసే వారు చాలా మంది ఉన్నారు. ఆమె ఈ మధ్య కాలంలో చేసిన సినిమాల్లో ఏ ఒక్కటి మినిమం సక్సెస్ కాలేదు. అందుకే రవితేజ అభిమానులు RT 76 సినిమాలో ఆమెను ఎంపిక చేయడంను తప్పుబడుతూ సోషల్ మీడియా ద్వారా దర్శకుడు కిషోర్ తిరుమలతో పాటు ఇతర యూనిట్ సభ్యులను సున్నితంగా విమర్శిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.డింపుల్ హయతి ఈ సినిమాలో పాటకే పరిమితం అయ్యి ఉంటుందని చాలా మంది భావిస్తున్నారు. షూటింగ్ ముగింపు దశకు వచ్చిన తర్వాత ఆమె పాట చిత్రీకరణకు జాయిన్ అయింది. అందుకే ఆమెకు హీరోయిన్‌గా నటించే అవకాశం లేదని అంటున్నారు. సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందా అనే చర్చ జరుగుతోంది. మొత్తానికి రవితేజ హీరోగా రాబోతున్నRT 76 సినిమాలో మరో హీరోయిన్‌గా డింపుల్ హయతి నటిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో అభిమానులు బ్యాడ్ సెంటిమెంట్ అంటూ, ఫ్లాప్ సెంటిమెంట్ అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రవితేజ మాత్రం అవన్నీ ఏమీ పట్టించుకోకుండా దర్శకుడి ఎంపికను గౌరవిస్తూ ఆమెతో ఇప్పటికే ఒక పాటను పూర్తి చేశాడు. ఆమెతో గతంలో వచ్చిన పాట బాగానే ఉంది, కనుక ఈ పాట కూడా హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి అనేది కొందరి అభిప్రాయం. మరి ఫ్లాప్ సెంటిమెంట్ RT 76 సినిమాకు ఏమైనా డ్యామేజ్ చేస్తుందా అనేది చూడాలి.

# గెస్ చేయండి... మంగళవారం మేకర్ ఏం చేయబోతున్నాడు?



2018లో ఆర్ఎక్స్ 100 వంటి కమర్షియల్ బ్లాక్‌బస్టర్ విజయంతో టాలీవుడ్‌లో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన అజయ్ భూపతి రెండో సినిమాకు చాలా గ్యాప్ తీసుకుని 2021లో మహాసముద్రం పేరుతో ఒక మల్టీస్టారర్ మూవీని తీసుకు వచ్చాడు. ఆ సినిమా కమర్షియల్‌గా తీవ్రంగా నిరాశ పరిచింది. దర్శకుడిగానూ ఆయన క్రేజ్ మసకబారింది. దాంతో మూడో సినిమా విషయంలో ఆయన చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అదుగో ఇదుగో అని దాదాపు ఏడాది పాటు ఆయన మూడో సినిమా విషయంలో చర్చలు జరిపాడు. చివరకు తన మొదటి సినిమా హీరోయిన్ పాయల్ రాజ్‌పూత్ తో మంగళవారం సినిమాను రూపొందించి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. మంగళవారం సినిమా నటిగా పాయల్‌కి దర్శకుడిగా అజయ్ భూపతికి మంచి పేరు తెచ్చి పెట్టింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.మంగళవారం సినిమా తర్వాత అజయ్ భూపతి వద్దకు పలు ఆఫర్లు వచ్చాయి. కానీ ఆయన సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ వస్తున్నాడు. 2023లో మంగళవారం సినిమా వచ్చింది. ఆ సినిమా వచ్చి ఏడాదికి పైగానే పూర్తి అయింది. అయినా ఇప్పటి వరకు అజయ్ భూపతి తదుపరి సినిమా ప్రకటించలేదు. ఆ మధ్య ఒక యంగ్ స్టార్ హీరోతో సినిమా కన్ఫర్మ్ అయిందనే వార్తలు వచ్చాయి. కానీ అవి పుకార్లే అని తేలింది. ఆ తర్వాత మరో హీరోతో ఈయన చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. ఒక్క హీరోతోనే కాకుండా చాలా మంది హీరోలతో అజయ్ భూపతి చర్చలు జరపడం జరిగింది. ఆయన తదుపరి సినిమా సాదా సీదాగా ఉండదని, కచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌ను అజయ్ భూపతి ప్లాన్ చేస్తున్నాడు అంటూ ఆయన సన్నిహితులు బలంగా సోషల్ మీడియా ద్వారా లీక్ లు ఇస్తూ ఉన్నారు. దాంతో ఆయన తదుపరి సినిమాపై అంచనాలు పెరిగాయి.అజయ్ భూపతి ఎట్టకేలకు ఎక్స్ ద్వారా తన తదుపరి సినిమా గురించి చిన్న హిట్ ఇచ్చాడు. అతి త్వరలోనే తన కొత్త సినిమా ప్రారంభం కాబోతుందని ఎక్స్ లో ట్వీట్ చేశాడు. త్వరలో ట్రిగ్గరింగ్ ప్రకటనకు సిద్ధంగా ఉండండి అంటూ గన్, హార్ట్, ఫైర్ ఈమోజీలను షేర్ చేశాడు. దాంతో యాక్షన్ లవ్ స్టోరీ అయ్యి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అంతే కాకుండా తన తదుపరి సినిమాకు సంబంధించిన పోస్టులతో మీ టైమ్‌లైన్‌ను బ్లాస్టింగ్ చేయండి అన్నాడు. చివరకు తన సినిమా ఏంటి అనేది ఊహించడానికి ప్రయత్నించండి అంటూ తన ట్వీట్ ను ముగించాడు. దాంతో అజయ్ భూపతి యొక్క సినిమా గురించి, ఆయన తదుపరి సినిమా చేయబోతున్న హీరో గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆయన ఎక్స్ పోస్ట్‌కి ఎవరికి తోచిన విధంగా వారు పోస్ట్‌లు చేస్తూ అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు అజయ్ భూపతి సినిమా ఏ హీరోతో అనే విషయంలో క్లారిటీ లేదు. చాలా మంది హీరోలతో సినిమాల విషయంలో చర్చలు జరిగాయి. అయితే చివరికి ఏ హీరో ఈయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు అనే విషయంలో మాత్రం స్పష్టత లేదు. ఆ స్పష్టత త్వరలో అంటూ స్వయంగా అజయ్ భూపతి ప్రకటించాడు. దాంతో మంచి సమయం చూసి ఆయన నుంచి ఏ క్షణంలో అయినా ప్రకటన వచ్చే అవకాశం ఉంది అని తెలుస్తోంది. అజయ్ భూపతి నాల్గవ సినిమా కచ్చితంగా మరో ఆర్ఎక్స్ 100 లేదా మంగళవారం సినిమా మాదిరిగా ఉంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతానికి అజయ్ భూపతి ఒక సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ విషయమై తుది చర్చల్లో ఉన్నాడు. ఆ స్క్రిప్ట్ పని పూర్తి చేస్తే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా 2026లో అజయ్ భూపతి దర్శకత్వంలో నాల్గవ సినిమా రావడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM